
## డిసెంబర్‌లో పుతిన్ భారత్ పర్యటన





# PCW తెలుగు దినపత్రిక

PCW News Broadcasting PVT Ltd

Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 02 సంచిక - 276 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- గురువారం 02 అక్టోబర్ 2025


## సమర్థంగా స్థానిక ఎన్నికల నిర్వహణ







**పాఠకులకు, శ్రేయోభిలాషులకు, తెలుగు రాష్ట్రాల ప్రజలకు దసరా శుభాకాంక్షలు**

నేడు దసరా పర్వదినం సందర్భంగా పత్రికా కార్యాలయానికి సెలవు. కావున రేపు (శుక్రవారం 3-10-2025) సంచిక వెలువడదు . పునర్దర్శనం శనివారం..

పీసీడబ్ల్యూ యాజమాన్యం

# జూబ్లీహిల్స్ ఎన్నికపై సీఎం రేవంత్ కసరత్తు

### - సిఎంతో మంత్రులు, పిసిసి చీఫ్ భేటీ
### - గెలుపు గుర్రాల అవకాశాలతో జాబితాకు సిఎం ఆదేశం



**హైదరాబాద్,01(పిసిడబ్ల్యూ న్యూస్):** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు సంబంధించిన కసరత్తును కాంగ్రెస్ పార్టీ ప్రారంభించింది. స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్‌తో పాటు జూబ్లీహిల్స్ ఎన్నిక షెడ్యూల్ కూడా వస్తుంది కాబట్టి.. కాంగ్రెస్ పార్టీ తమ అభ్యర్థి ఎంపికపై ఫోకస్ పెట్టింది. ఇందులో భాగంగానే ఈరోజు ఉదయం సీఎం రేవంత్ రెడ్డితో పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్ భేటీ అయ్యారు. ఈ భేటీలో స్థానిక సంస్థల ఎన్నికల అభ్యర్థులతో పాటు జూబ్లీహిల్స్ అభ్యర్థిపై చర్చ జరిగింది. ఈ నెల 6న ఏఐసీసీలో స్క్రీనింగ్ కమిటీ సమావేశం జరగనుంది. ఈ నేపథ్యంలో స్క్రీనింగ్ కమిటీ సమావేశంకు ముందే అభ్యర్థుల




ఎంపికను పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు.జూబ్లీహిల్స్ ఉపఎన్నికకు కాంగ్రెస్ అభ్యర్థి ఎంపికపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్షించారు. దీనిపై నివేదిక ఇవ్వాలని ముగ్గురు మంత్రులకు ఆయన సూచించారు. తాజా రాజకీయ పరిస్థితులను వివరిస్తూ.. నివేదికలో అభ్యర్థుల పేర్లు, వివరాలు ఉండాలని పేర్కొన్నారు. గెలుపు గుర్రాన్ని జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో నిలబెట్టాలన్న కోణంలోనే నివేదిక ఉండాలని సీఎం పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికశాతం స్థానాలను కైవసం చేసుకోవాలని స్పష్టం చేశారు. ఈ అంశంలో ఇన్‌ఛార్జ్ మంత్రులతోపాటు ఎంపీల భాగస్వామ్యంతో వెళ్లాలని సూచించారు. మిగతా2లో...

# కేంద్ర కేబినేట్ కీలక నిర్ణయం

### 57 కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటుకు నిర్ణయం
### ఎపిలో నాలుగు,తెలంగాణకు నాలుగు మంజూరు




# ఆర్ఎస్ఎస్ ఒక సంస్థ కాదు.. ఒక నిర్మాణాత్మక శక్తి

- నేషన్ ఫస్ట్ ఆర్ఎస్ఎస్ నినాదం
- దేశ సేవలో ఎప్పుడూ ముందే...
- శతాబ్ది ఉత్సవాల్లో ప్రధాని మోడీ వెల్లడి



**న్యూఢిల్లీ, 01(పిసిడబ్ల్యూ న్యూస్):** భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా ఉన్న భారతదేశానికి చొరబాటుదారుల నుంచి ముప్పు పొంచి ఉందని ప్రధాని మోదీ ఆందోళన వ్యక్తం చేశారు. వీరి వల్ల అంతర్గత భద్రతతోపాటు మత సామరస్యం ఆపదలో పడే అవకాశం ఉందన్నారు. బుధవారం న్యూఢిల్లీలో బీఆర్ అంబేడ్కర్ ఇంటర్నేషనల్ సెంటర్‌లో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల్లో ప్రధాని మోదీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మిగతా2లో...



# కేంద్రప్రభుత్వ ఉద్యోగులకు తీపివార్త

### 3 శాతం డిఏ పెంపునకు కేబినేట్ ఆమోదం

**న్యూఢిల్లీ, 01(పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రభుత్వ ఉద్యోగులకు కేంద్రం శుభవార్త చెప్పింది. దీపావళి కానుకగా కరవు భత్యాన్ని 3 శాతం పెంచేందుకు కేంద్ర క్యాబినెట్ మిగతా2లో...

# బంగాళాఖాతంలో అల్పపీడనం

### ఉభయ తెలుగు రాష్ట్రాలకు వర్షసూచన



**విశాఖపట్టణం, 01(పిసిడబ్ల్యూ న్యూస్):** ఏపీ, తెలంగాణ రాష్ట్రాలను వరుణుడు ఏమాత్రం వదిలిపెట్టడం లేదు. మొన్నటి వాయుగుండం ప్రభావం పూర్తిగా తగ్గక ముందే.. మరో అల్పపీడనం కదలికలు ప్రారంభించింది. ఇది వాయుగుండంగా మారే అవకాశముందని, వచ్చే నాలుగు రోజులపాటు రెండు రాష్ట్రాల్లోనూ వర్షాలు తప్పవని వాతావరణశాఖ హెచ్చరించింది. గత కొన్ని నెలలుగా ఏపీ, తెలంగాణలో వర్షాలే ప్రధాన సమస్యగా మారాయి. కాలం మారినా వానలు మాత్రం ఆగడంలేదు. కొన్నిచోట్ల కుండపోతగా కురుస్తూ జనజీవనాన్ని అస్తవ్యస్తం చేస్తున్నాయి. ఇటీవల బంగాళాఖాతంలోని వాయుగుండం కారణంగా రెండు మూడు రోజులపాటు భారీ వర్షాలు కురిశాయి. ఇప్పుడు మళ్లీ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడింది. విపత్తుల నిర్వహణ సంస్థ సమాచారం ప్రకారం, మిగతా2లో...

# స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుతాం

- 2028లో అధికారంలోకి వస్తాం
- బిసి రిజర్వేషన్లపై చిత్తశుద్ధిలేని కాంగ్రెస్
- మీడియా సమావేశంలో బిజెపి అధ్యక్షుడు రామ్



**కరీంనగర్,01(పిసిడబ్ల్యూ న్యూస్):** కాంగ్రెస్, భారత రాష్ట్ర సమితి పార్టీలకు ఓట్లు అడిగే అర్హత లేదని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించడంతోపాటు 2028 లో తెలంగాణలో అధికారంలోకి రావడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు ఆయన చెప్పారు. కరీంనగర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల మిగతా2లో...



# కేసీఆర్ రైతుబంధు పాలన స్వర్ణయుగం

### - ఎక్స్ వేదికగా కెటిఆర్ వెల్లడి

**హైదరాబాద్,01(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణలో 2014 నుంచి పదేళ్ల కాలంలో రైతుల బలవన్మరణాలు తగ్గాయన్న జాతీయ నేర గణాంక విభాగం నివేదికపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. తన అధికారిక సోషల్ మీడియా అకౌంట్ ఎక్స్ ద్వారా స్పందన మిగతా2లో...

# బిసి హక్కుల కోసం బిఆర్ఎస్ ఉద్యమించాలి

### - వచ్చేయేడు లక్షమందితో బతుకమ్మ నిర్వహిస్తా
### - స్థానిక ఎన్నికలపై గందరగోళం తొగించాలి: కవిత

**హైదరాబాద్,01(పిసిడబ్ల్యూ న్యూస్):** బతుకమ్మ వేడుకల సందర్భంలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కీలక వ్యాఖ్యలు చేశారు. చింతమడక నుంచి లండన్ వరకు బతుకమ్మను తీసుకెళ్లిన అనుభవం ఉందని గుర్తుచేసిన ఆమె, ప్రస్తుతం తెలంగాణలో సోయి లేని ప్రభుత్వం నడుస్తోందని విమర్శించారు. బతుకమ్మ నిమజ్జనంలో సీఎం పాల్గొనడం ఆహ్వానించదగ్గ విషయమేనని పేర్కొన్న కవిత, అయితే గిన్నిస్ రికార్డ్ కోసం బతుకమ్మను వాడుకోవడం ఎందుకని ప్రశ్నించారు. కేవలం పది వేల మంది మహిళలతో బతుకమ్మ నిర్వహించి అవమాన పరిచారని ఆరోపించారు. వచ్చే సంవత్సరం లక్ష మంది మహిళలతో బతుకమ్మ జరిపి గిన్నిస్ రికార్డులో స్థానం సంపాదిస్తామని కవిత ప్రకటించారు. బీసీ



కులగణన చేపట్టినప్పుడు తప్పు అన్నారు, కానీ ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్ల జీవో ఇచ్చిన వెంటనే కేసులు వేశారని కవిత విమర్శించారు. రేవంత్ రెడ్డి సన్నిహితులే ఈ కేసులు వేశారని ఆమె ఆరోపించారు. మిగతా2లో...

PCW తెలుగు దినపత్రిక
గురువారం 02 అక్టోబర్ 2025

## కేంద్రప్రభుత్వ ఉద్యోగులకు తీపివార్త

(మొదటి పేజీ తరువాయి)

ఆమోద ముద్ర వేసింది. ఈ మేరకు కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ బుధవారం వెల్లడించారు. ఏటా రెండుసార్లు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల డీఏ (ఆం)ను కేంద్రం సవరిస్తూ ఉంటుంది. పెరుగుతున్న నిత్యావసర ధరలకు పరిహారంగా ఉద్యోగులు, పెన్షనర్లకు ఈ కరవు భత్యాన్ని అందజేస్తారు. 3శాతం పెంపు నిర్ణయంతో 55 శాతంగా ఉన్న డీఏ 58 శాతానికి చేరనుంది. 49 లక్షలమంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, 69 లక్షల మంది పింఛనుదారులు లబ్ది పొందనున్నారు.ఇదిలాఉంటే.. దసరా, దీపావళి సందర్భంగా రైల్వే ఉద్యోగులకు బోనస్ చెల్లించేందుకు కేంద్ర క్యాబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన సంగతి తెలిసిందే. 78 రోజుల వేతనాన్ని 'ఉత్పాదకతతో ముడిపడిన బోనస్' (ఖఒః) రూపంలో చెల్లించేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయంతో మొత్తం 10.91 లక్షల మంది ఉద్యోగులకు ప్రయోజనం చేకూరనుంది. ఈ డీఏ పెంపుతో పాటు క్యాబినెట్ మరికొన్ని నిర్ణయాలు తీసుకుంది. రూ.5,863 కోట్లతో 57 కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటుకు నిర్ణయం తీసుకుంది. అలాగే రూ.11,440 కోట్లతో పప్పుధాన్యాల స్వయం సమృద్ధికి ఆమోదం ఇచ్చింది.

## కేంద్ర కేబినేట్ కీలక నిర్ణయం

**న్యూఢిల్లీ,సెప్టెంబర్ 01(పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఇందులో భాగంగా.. దేశవ్యాప్తంగా 57 నూతన కేంద్రీయ విద్యాలయాలు ఏర్పాటుకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఈ నేపథ్యంలో తెలంగాణకు నాలుగు, ఆంధ్రప్రదేశ్‌కు నాలుగు కేంద్రీయ విద్యాలయాలను మంజూరు చేసింది. వీటి నిర్మాణానికి కేంద్రం రూ.5,863 కోట్లు కేటాయించినట్లు సమాచారం. ఆంధ్రప్రదేశ్‌లో.. ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని మంగ సముద్రం, .కుప్పం మండలంలోని బైరుగానిపల్లె, .శ్రీకాకుళం జిల్లాలోని పలాస, .రాజధాని అమరావతిలోని శాఖమూరు ప్రాంతాల్లో ఈ కేంద్రీయ విద్యాలయాలు ఏర్పాటు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఆమోద ముద్ర వేసింది. తెలంగాణలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం, ములుగు జిల్లా కేంద్రం(గిరిజన ప్రాంతం), .జగిత్యాల జిల్లా - రూరల్ మండలం చెల్గల్, వనపర్తి జిల్లా - నాగవరం శివార్ ప్రాంతాల్లో విద్యాలయాలను కేంద్రం ఏర్పాటు చేయను ంది. మొదటిసారిగా అన్ని 57 కేంద్రీయ విద్యాలయాలను జాతీయ విద్యా విధానానికి అనుగుణంగా మూడు సంవత్సరాల ప్రాథమిక ప్రీ-ప్రైమరీ తరగతులైన బాలవాటికలను కలిగి ఉంటాయి.

## జూబ్లీహిల్స్ ఎన్నికపై సిఎం రేవంత్ కసరత్తు

(మొదటి పేజీ తరువాయి)

సీఎం రేవంత్‌రెడ్డితో పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ కూడా సమావేశమై ఈ అంశంపై చర్చించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు సంబంధించి మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్, తుమ్మల జిల్లా ఇన్‌ఛార్జిలుగా ఉన్నారు. టికెట్ ఆశిస్తున్న అభ్యర్థుల జాబితాను సిద్ధం చేయాలని జిల్లా ఇన్‌ఛార్జిలకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. అలానే గెలుపు కోసం అనుసరించే ప్రణాళికలను కూడా సిద్ధం చేయాలని సూచించారు. ఇక్కడ బీసీ అభ్యర్థిని రంగంలోకి దించుతారా? లేదా ఓసీకి అవకాశం ఇస్తారా? అన్నది ఇంకా క్లారిటీ లేదు. బీసీ కోటాలో అంజాన్ కుమార్ యాదవ్, నవీన్ యాదవ్, బొంతు రామ్మోహన్ రేసులో ఉన్నారు. రెడ్డి కోటలో సీఎస్ రెడ్డి, రంజిత్ రెడ్డిలు ఉన్నారు.

## కేసీఆర్ రైతుబంధు పాలన స్వర్ణయుగం

(మొదటి పేజీ తరువాయి)


తెలియజేశారు. కేసీఆర్ రైతుబంధు పాలన రైతులకు స్వర్ణయుగమనే విషయం మరోమారు రుజువైందని ఆయన పేర్కొన్నారు. అప్పటి ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలు, ప్రాజెక్టులవల్ల 2014 నుంచి 2023 మధ్య తెలంగాణలో రైతుల ఆత్మహత్యలు గణనీయంగా తగ్గాయని కేంద్ర ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయని తెలిపారు. 2014లో తెలంగాణలో రైతులు, కౌలుదారులు, రైతు కూలీల ఆత్మహత్యల సంఖ్య 1,347గా ఉన్నదని, అదే 2023లో ఆ ఆత్మహత్యల సంఖ్య 56కు తగ్గిందని కేటీఆర్ చెప్పారు. అంటే 96 శాతం తగ్గుదల నమోదైందని అన్నారు. దేశంలోని రైతుల ఆత్మహత్యల్లో తెలంగాణ వాటా 2014లో 10.9 శాతం ఉంటే.. 2023 నాటికి అది 0.51 శాతం తగ్గిందని తెలిపారు. కానీ కాంగ్రెస్ అధికారంలోకి రాగానే పరిస్థితి తారుమారైందని విమర్శించారు. రెండేళ్లలోనే 700 మందికిపైగా అన్నదాతల ఆత్మహత్యలు నమోదయ్యాయని ఆందోళన వ్యక్తంచేశారు.

## బిసి హక్కుల కోసం బిఆర్ఎస్ ఉద్యమించాలి

(మొదటి పేజీ తరువాయి)

బీసీ హక్కుల కోసం బీఆర్ఎస్ ఉద్యమం చేస్తే మంచిదని సూచించారు.బీజేపీ నేత ఈటెల రాజేందర్‌పై కూడా కవిత ఘాటు కామెంట్స్ చేశారు. ఎవరూ పోటీ చేయొద్దంటూ బాధ్యత లేకుండా మాట్లాడుతున్నారు. ఈటెల వ్యాఖ్యలు వ్యక్తిగతవేనా? లేక బీజేపీ పార్టీ స్టాండ్‌నా? అని ప్రశ్నించారు. మహారాష్ట్రలా ఎన్నికలు రద్దవుతాయని ఈటెల చెప్పడం కోర్టులను ప్రభావితం చేసే ప్రయత్నమేనని ఆమె విమర్శించారు. అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లును పాస్ చేసినప్పటికీ, వర్గీకరణ వారీగా రిజర్వేషన్లు ఇవ్వడంలో ప్రభుత్వం విఫలమైందని కవిత వ్యాఖ్యానించారు. ఈ నెల 8న కోర్టు తీర్పు వచ్చిన తర్వాత మా కార్యాచరణను ప్రకటిస్తామని ఆమె వెల్లడించారు. స్థానిక సంస్థల ఎన్నికలు జరుగు తాయో లేదో ఇంకా క్లారిటీ లేదని, పోటీపై ఇంకా నిర్ణయం తీసుకోలేదని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టు రిపేర్ పనులను ప్రభుత్వం చేపట్టడం స్వాగతించదగ్గదని పేర్కొన్నారు.

## మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి (73) కన్నుమూత



**హైదరాబాద్,సెప్టెంబర్ 01(పిసిడబ్ల్యూ న్యూస్):** ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి కొద్దిసే పటి క్రితం ఏఐజీ ఆసుపత్రిలో తుది శ్వాస విడిచారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఎల్లుండి సూర్యాపేట జిల్లా తుంగతుర్తిలో దామోదర్ రెడ్డి అంత్యక్రియలు జరుగుతాయి.ఐదు సార్లు ఎమ్మెల్యేగా, ఒక సారి మంత్రిగా పనిచేసిన పనిచేసారు. తుంగతుర్తి, సూర్యాపేట నియోజక వర్గాల నుంచి ప్రాతినిధ్యం వహించారు.

## మాజీ మంత్రి లక్ష్మారెడ్డికి మాతృ వియోగం

### - సంతాపం తెలిపిన కెటిఆర్

**హైదరాబాద్,సెప్టెంబర్ 01(పిసిడబ్ల్యూ న్యూస్):** బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి లక్ష్మారెడ్డి మాతృమూర్తి చర్లకోల లక్ష్మమ్మ మరణించడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ విషాద సందర్భంలో లక్ష్మారెడ్డికి, వారి కుటుంబ సభ్యులందరికీ కేటీఆర్ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. లక్ష్మమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని, ఈ కష్ట సమయంలో కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు కేటీఆర్ పేర్కొన్నారు.

## ఆర్ఎస్ఎస్ ఒక సంస్థ కాదు..
# ఒక నిర్మాణాత్మక శక్తి

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా రూ.100 నాణెంతోపాటు పోస్టల్ స్టాంప్‌ను విడుదల చేశారు. అనంతరం ప్రధాని మోదీ మాట్లాడుతూ.. ఆర్ఎస్ఎస్ సేవలను ఈ సందర్భంగా ప్రశంసించారు. ఆర్ఎస్ఎస్ అనేది ఒక సంస్థ కాదని.. వ్యక్తిత్వ వికాసం ద్వారా దేశ నిర్మాణం కోసం పాటు పడే శక్తి అని అభివర్ణించారు. నేను అనే అహాన్ని వీడి.. మనం అనే సామూహిక భావన వైపు నడిపించే ప్రయాణమే ఆర్ఎస్ఎస్ అని వివరించారు. ఆర్ఎస్ఎస్‌కు అనేక అనుబంధ సంస్థలు ఉన్నా.. వాటి అంతిమ లక్ష్యం ఒక్కటేనని.. జాతీయతే అగ్రస్థానమని స్పష్టం చేశారు. అంతేకాకుండా ఈ అనుబంధ సంస్థల మధ్య వైరుధ్యాలు ఉండవని పేర్కొన్నారు. సంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ హెడ్గేవార్ దేశ నిర్మాణంతోపాటు స్వాతంత్ర్య పోరాటం కోసం ఆయన చేసిన సేవలను ఈ సందర్భంగా మోదీ గుర్తు చేశారు. ఇక స్వాతంత్ర్యం అనంతరం ఆర్ఎస్ఎస్‌పై అనేక దాడులు జరిగాయని.. వాటన్నింటినీ తట్టుకుని నిలబడిందని ప్రధాని మోదీ తెలిపారు. శతాబ్ది ఉత్సవాలు జరుపుకొంటున్న ఆర్ఎస్ఎస్‌కు శుభాకాంక్షలు తెలిపారు. పేదల జీవితాల్లో మార్పు తెచ్చేందుకు ఆర్ఎస్ఎస్ కృషి చేస్తోందన్నారు. అసత్యంపై సత్యం, అన్యాయంపై న్యాయం, అధర్మంపై ధర్మం గెలుస్తుందన్నారు. 'నది తన ప్రవాహంతో అనేక భూముల్లో పచ్చదనం పెంచుతుంది. నదీ ప్రవాహంలా ఆర్ఎస్ఎస్ కూడా ప్రజలకు సేవ చేస్తోంది. విద్య, వైద్యం, రైతులకు అనేకవిధాలుగా సంఘ్ సేవలు అందిస్తోంది. మన సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు నిరంతరం కృషి చేస్తోంది. ఆర్ఎస్ఎస్ చేసే ప్రతి పనిలో నేషన్ ఫస్ట్ అనేది కన్పిస్తోంది. గతంలో సంస్థ స్ఫూర్తిని అణచివేసేందుకు తప్పుడు కేసులు బనాయించడం, నిషేధించడం వంటి అనేక ప్రయత్నాలు జరిగాయి. అయినా ఆర్ఎస్ఎస్ అన్నింటినీ తట్టుకొని నిలబడింది' అని మోదీ పేర్కొన్నారు. అనేక సవాళ్లు ఎదుర్కొన్నప్పటికీ ఈ సంస్థ నేటికీ బలంగా నిలబడిందన్నారు. అవిశ్రాంతంగా దేశానికి, సమాజానికి సేవ చేస్తోందన్నారు. వారి ప్రయత్నాలు దేశంపై ఉన్న భక్తి, త్యాగం, నిబద్ధతకు నిదర్శనమన్నారు. తాజాగా విడుదల చేసిన రూ.100 నాణెంపై ఓవైపు జాతీయచిహ్నం.. మరోవైపు భారతమాత చిత్రం ఉంటుందన్నారు. స్వతంత్ర భారతదేశ చరిత్రలో మన కరెన్సీపై భరతమాత ఉండటం ఇదే తొలిసారి అని పేర్కొన్నారు. మరోవైపు ఈ ఏడాది స్వాతంత్ర్య దినోత్సవం సందర్భందా ప్రధాని మోదీ ప్రసంగిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. భారతీయులను చొరబాటుదారుల నుంచి రక్షించేందుకే డెమొగ్రఫిక్ మిషన్ చేపట్టనున్నట్లు ఆయన ప్రకటించిన సంగతి తెలిసిందే.అదీకాక వచ్చే ఏడాది బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో వరుసగా మరోసారి పాలనా పగ్గాలు చేపట్టాలని తృణమూల్ కాంగ్రెస్ పార్టీ అధినేత్రి, ముఖ్యమంత్రి మమతా బెనర్జీ అడుగులు వేస్తున్నారు. ఆ క్రమంలో ముస్లింలు అధికంగా ఉన్న బంగ్లాదేశ్ నుంచి ఓట్ల కోసం పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి, తృణమూల్ కాంగ్రెస్ చీఫ్ మమతా బెనర్జీ చొరబాటుదారులను ప్రోత్సహిస్తున్నారని ప్రధాని మోదీ గతంలో విమర్శించిన విషయం విదితమే.

## బంగాళాఖాతంలో అల్పపీడనం

(మొదటి పేజీ తరువాయి)

పశ్చిమమధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన ఈ అల్పపీడనం వాయువ్య దిశగా కదిలి గురువారానికి వాయుగుండంగా బలపడనుంది. శుక్రవారం ఉదయానికి ఇది దక్షిణ ఒడిశా ? ఉత్తరాంధ్ర తీరాలను తాకే అవకాశం ఉంది. దీని ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లో వారం రోజులపాటు వర్షాలు కురుస్తాయని అంచనా. ముఖ్యంగా పార్వతీపురం మన్యం, అల్లూరి, కాకినాడ, కోనసీమ, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, నెల్లూరు, తిరుపతి జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేశారు. ఏలూరు, కృష్ణా జిల్లాల్లోనూ మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉంది. పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం రాగల 12 గంటల్లో వాయుగుండంగా బలపడే అవకాశం ఉందని అమరావతి వాతావరణ కేంద్రం తెలిపింది. అనంతరం తీవ్ర వాయుగుండంగా మారి .. ఎల్లుండి ఉత్తర కోస్తా, దక్షిణ ఒడిశా మధ్య తీరం దాటే అవకాశముందని పేర్కొంది. దీని ప్రభావంతో ఇవాళ విజయనగరం, విశాఖ, అనకాపల్లి, కాకినాడ, యానాం, కోనసీమ, ఉభయగోదావరి జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడే అవకాశముందని అధికారులు వెల్లడించారు. ఇవాళ ఏలూరు, కృష్ణా, గుంటూరు, బాపట్ల, అల్లూరి, మన్యం, శ్రీకాకుళం జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశముందన్నారు. మత్స్యకారులు నాలుగు రోజుల పాటు వేటకు వెళ్లవద్దని సూచించారు. తీర ప్రాంతాల్లోని అన్నిపోర్టులకు ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. మరోవైపు తెలంగాణలోనూ మూడు నుంచి నాలుగు రోజుల వరకు వర్షాలు కొనసాగుతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. రాష్ట్రవ్యాప్తంగా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడతాయని, గురువారం, శుక్రవారం ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. కొన్ని చోట్ల ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణశాఖ పేర్కొంది.

## స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుతాం

(మొదటి పేజీ తరువాయి)

సమావేశంలో ఆయన మాట్లాడారు. హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. కేంద్రం రూ.40 వేల కోట్ల విలువైన ఎరువులను రాయితీపై ఇస్తుందని, ఎరువుల కొరతను అడ్డుకోలేని కాంగ్రెస్ ప్రభుత్వం.. కేంద్రంపై నెట్టడం సరికాదన్నారు. బీసీ రిజర్వేషన్లకు తాము కట్టుబడి ఉన్నట్లు చెప్పారు. అయితే కాంగ్రెస్ చిత్తశుద్ధితో పనిచేయడం లేదన్నారు. తెలంగాణ రాష్టంలో స్థానిక ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కావడంతో.. రాష్టంలోని ప్రధాన పార్టీలన్నీ ఎన్నికలకు రంగం సిద్ధం చేశాయి. ఈ నేపథ్యంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. తమ పార్టీ బలహీనంగా లేదని,



బలంగా ఉందని.. రానున్న స్థానిక ఎన్నికల్లో నెం.1గా నిలవబోతున్నామని ధీమా వ్యక్తం చేశారు. రామచందర్ రావు స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్లపై అధికార పార్టీపై విమర్శలు చేశారు. ముస్లింలకు 10 శాతం రిజర్వేషన్లు ఇచ్చే ఉద్దేశ్యం జీవోలో లేనందున 42 శాతం రిజర్వేషన్లకు తాము మద్దతు ఇస్తున్నామని ఆయన తెలిపారు.ఈ విషయంలో ప్రభుత్వం ముందు నుండి నాటకాలు ఆడుతోందని ఆయన అన్నారు. అలాగే గవర్నర్, బీజేపీ అడ్డుకుంటున్నాయని ఆరోపించిందని, అయితే ఇప్పుడు జీవోను ఎలా జారీ చేశారని ఆయన ప్రశ్నించారు. ఈ జీవోను గతంలోనే ఇచ్చి ఉంటే సమస్య ఇంతవరకు వచ్చేది కాదని రామచందర్ రావు అభిప్రాయపడ్డారు. తమ పార్టీ ఎన్నికలకు పూర్తిగా సిద్ధంగా ఉందని రామచందర్ రావు ప్రకటించారు. స్థానిక ఎన్నికలపై కోర్టులకు వెళ్లిన వారికే ఆ విషయం తెలుసునని, తమకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో బీజేపీకి బలం బాగా పెరిగిందని, గత ఎన్నికల్లో ఓటింగ్ శాతం కూడా పెరిగిందని ఆయన పేర్కొన్నారు. ఈసారి స్థానిక ఎన్నికల్లో తాము అత్యధిక స్థానాలు గెలుచుకుని నంబర్ వన్ పార్టీగా నిలుస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## సమర్థంగా స్థానిక ఎన్నికల నిర్వహణ


### ● నూతన డిజిపిగా బాధ్యతలు చేపట్టిన శివధర్ రెడ్డి



**హైదరాబాద్,సెప్టెంబర్ 01(పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలను సమర్థంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని నూతన డిజిపిగా బాధ్తయలు స్వీకరించిన శివధర్ రెడ్డి తెలిపారు. మాకు బలమైన జట్టు ఉంది. క్షేత్రస్థాయిలో సాంకేతికతను వినియోగించు కుంటాం అన్నారు. రాష్ట్రంలో పోలీసు శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను త్వరగా భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని కోరుతామని నూతన డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు. నూతన డీజీపీగా ఆయన లక్డీకపూల్‌లోని డీజీపీ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. వేద మంత్రాలతో డీజీపీ కార్యాలయంలోకి ఆయన్ను పండితులు ఆహ్వానించారు. తెలంగాణ 6వ డీజీపీగా 1994 బ్యాచ్ ఐపీఎస్ అధికారి శివధర్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. నూతన డీజీపీగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం మీడియా సమావేశంలో పాల్గొన్నారు. తెలంగాణ డీజీపీగా అవకాశం కల్పించిన సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. పోరాట మార్గం వీడేందుకు సిద్ధమని ఇటీవల నక్సల్స్ నేత లేఖ రాశారు. జనజీవన స్రవంతిలో కలిసిపోవాలని వారిని కోరుతున్నాం. మావోయిస్టుల సిద్దాంతాలు ఆచరణలో విఫలమయ్యాయని భావిస్తున్నాం. లొంగిపోయిన వారికి అన్ని రకాలుగా అండగా ఉంటాం. రాష్ట్రంలో పోలీసుస్టేషన్ల సంఖ్య కంటే పోలీసుల్లో నైపుణ్యాలను పెంచేందుకు చర్యలు తీసుకుంటాం. పోలీసు శాఖ ప్రత్యేక విభాగాల్లోని ఖాళీలను నిపుణులతో భర్తీ చేస్తాం అని డీజీపీ తెలిపారు. తెలంగాణలో శాంతి భద్రతలు కాపాడం మా మొదటి కర్తవ్యం. తెలంగాణ అభివృధికి, పెట్టుబడులు రాకకు లా అండ్ ఆర్డర్ ఎంతగానో దోహదపడుతుంది. మా ముందు ఉన్న లక్ష్యం స్థానిక సంస్థల ఎన్నికలు సజావుగా నిర్వహించడం. మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలవడండి. మావోయిస్టులపై నమోదు అయిన కేసులు విషయంలో సానుకూలంగా వ్యవహరిస్తా. మావోయిస్టుపై వేధింపులు ఉండవు. ప్రభుత్వం ముందు మీరు ఆత్మసమర్పణ చేసుకోండి, ముందుకు రండి. మావోయిస్టు పార్టీ నుండి బయటికి రండి. మావోయిస్టు పొలిట్ బ్యూరో సుజాత ఇటీవలే మావోయిస్టు పార్టీని వీడారు. వేణుగోపాల్ ఇచిన స్టేట్మెంట్ జగన్ ఖండించారు. మావోయిస్ట్ నేత జగన్ ఇచిన స్టేట్మెంట్ అందరూ చూసాం. వీరి మధ్యలో సమస్యలు ఉన్నట్లు తెలుస్తుంది. ప్రభుత్వం మావోయిస్టులకు అందించాల్సిన బెనిఫిట్స్ అందిస్తాం.

## డిసెంబర్‌లో పుతిన్ భారత్ పర్యటన

### ● కేంద్రప్రభుత్వ వర్గాల వెల్లడి



**న్యూఢిల్లీ,సెప్టెంబర్ 01(పిసిడబ్ల్యూ న్యూస్):** రష్యా అధ్యక్షుడు పుతిన్ ఈ డిసెంబర్‌లో భారత్‌లో పర్యటించనున్నారు. ప్రతి ఏటా జరిగే శిఖరాగ్ర సమావేశంలో పాల్గొనేందుకు డిసెంబర్ 5-6 తేదీల్లో భారత్‌కు రానున్నారు. సుంకాలతో అమెరికా విరుచుకుపడుతున్న వేళ.. భారత్-రష్యా సంబంధాలు మరింత బలోపేతమవుతున్న క్రమంలో తాజా పర్యటన మరింత ప్రాధాన్యం సంతరించుకుంది. భారత్‌లో పుతిన్ పర్యటన ఉంటుందని జాతీయ భద్రతా సలహా దారు అజిత్ డోభాల్ ఈ ఆగస్టులో మాస్కో పర్యటన సందర్భంగా ప్రకటించారు. రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లావ్రోవ్ కూడా పర్యటన ఉంటుందని గత వారం ధ్రువీకరించినప్పటికీ తేదీలు వెల్లడించలేదు. డిసెంబర్ 5, 6 తేదీల్లో పర్యటన ఉంటుందని సంబంధిత వర్గాలు వెల్లడించాయి.ప్రధాని మోదీ, పుతిన్‌లు గత ఏడాది రెండు సార్లు భేటీ అయ్యారు. జులైలో ఇరుదేశాల శిఖరాగ్ర సమావేశంలో భాగంగా ప్రధాని మోదీ రష్యాకు వెళ్లారు. అక్టోబర్‌లో బ్రిక్స్ సదస్సు సందర్భంగా కజాన్‌లో మరోసారి వీరిద్దరూ సమావేశమయ్యారు. ఇటీవల చైనాలో జరిగిన షాంఘై సహకార సంస్థ సదస్సులో పుతిన్-మోదీలు భేటీ అయి పలు అంశాలపై చర్చించారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ సత్తా చాటాలి...

**మోసకారి కాంగ్రెస్ ప్రభుత్వానికి ఈ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలి...**

**ఐకమత్యమే మహా బలం... కలిసికట్టుగా పనిచేస్తే విజయం తధ్యం...**

**ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు**

**కెసిఆర్ సంక్షేమ పథకాలను, రేవంత్ అమలుగాని హామీలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలి...**

**అసమర్ధ కాంగ్రెస్ పాలనలో సబ్బండ వర్గాలకు అన్యాయం...**

**కాంగ్రెస్ పాలన పట్ల ప్రజలు విసుగు చెందారు...**

**ఆరు గ్యారంటీల మోసాన్ని, 420హామీలను ప్రజలకు వివరించాలి...**

**బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటుకు స్థానిక ఎన్నికలే పునాదులు...**

**ప్రతీ కార్యకర్తకు అండగా ఉంటా అధైర్యపడకండి...**

**కాంగ్రెస్ పార్టీకి స్థానిక ఎన్నికల్లో డిపాజిట్లు కూడా రావు...**



**మలుగు జిల్లా,సెప్టెంబర్ 01(పిసిడబ్ల్యూ న్యూస్):** బీఆర్ఎస్ ఏటూరునాగారం మండల ఎన్నికల సన్నాహక సమావేశంలో కాకులమర్రి లక్ష్మణ్ బాబు బీఆర్ఎస్ ఏటూరునాగారం మండల పార్టీ ఆధ్వర్యంలో స్థానిక ఎన్నికల సన్నాహక సమావేశంలో ముఖ్య అతిధిగా హాజరైన బీఆర్ఎస్పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు. మాట్లాడుతూ స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ సత్తా చాటాలని అన్నారు. ఆరు గ్యారంటీలతో, 420 హామీలతో ప్రజలను నట్టేట ముంచింది ఈ కాంగ్రెస్.అమలు కాని హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను, మహిళలను, నిరుద్యోగులను, సబ్బండ వర్గాలను మోసం చేసింది.స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఐకమత్యంగా పని చేసి ఏకాభిప్రాయంతో అభర్థులను ఎన్నుకోవాలని అన్నారు. ప్రజలకు రేవంత్ చేస్తున్న మోసలను అమలుగాని హామీలను ఇచ్చి మోసగించిన విధానాన్ని అర్ధమయ్యేలా వివరించాలని అన్నారు. అధికారం సాధించాలని గ్రామాల్లో కులమతాల మధ్య చిచ్చు పెడుతూ అభ్యర్థులను భయపెడుతూ బెదిరింపులకు పాల్పడుతున్నారని వారి బెదిరింపులకు భయపడొద్దని అండగా ఉంటానని ఎంతకైనా వెనుకాడబోమని పార్టీ శ్రేణులు ధైర్యంగా ముందడుగు వేయాలని ప్రజలు అన్నీ గమనిస్తున్నారు ప్రజలు కెసిఆర్ పాలనను కోరుకుంటున్నారని రాభోయే రోజుల్లో కెసిఆర్ పాలన రావాలంటే స్థానిక ఎన్నికలే అందుకు పునాదులు వేయాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజలు తీవ్ర వ్యతిరేకంగా ఉన్నారని ఎన్నికలు ఏవైనా బీఆర్ఎస్ పార్టీకి బ్రహ్మరధం పట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు ఈ కార్యక్రమంలో మలుగు జిల్లా మండల పార్టీ అధ్యక్షులు మాజీ ప్రజా ప్రతినిధులు మహిళలు సీనియర్ నాయకులు కార్యకర్తలుపాల్గొనడం జరిగింది

# దసరా పండుగను శాంతియుతంగా జరుపుకోవాలి

- **పోత్కపల్లి ఎస్ఐ దీకొండ రమేష్**
- **డ్రగ్స్‌కి బానిసైతే భవిష్యత్తు అంధకారం**
- **పోలీస్ కేసుల్లో ఇరుక్కుంటే జీవితం పాడవుతుంది.**
- **తల్లిదండ్రులు పిల్లలపై శ్రద్ధ వహించాలి**
- **మత్తు పదార్థాలపై కఠిన చర్యలు తప్పవు**




**పెద్దపల్లి జిల్లా.ఓదెల:అక్టోబర్ 01 (పిసిడబ్ల్యూ న్యూస్):**పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం పోత్కపల్లి ఎస్ఐ దీకొండ రమేష్ బుధవారం ప్రజలకు సూచనలు చేశారు. దసరా పండుగను కుల, మత భేదాలు లేకుండా ప్రతి ఒక్కరూ సమైక్యంగా, శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. విజయదశమి సందర్భంగా గ్రామాల్లో జరిగే జమ్మి వేడుకలు ఎటువంటి అంతరాయం లేకుండా సాఫీగా సాగాలని, అందరూ పరస్పర సహకారంతో పాల్గొనాలని కోరారు. ఈ సందర్భంగా యువతను ఉద్దేశించి మాట్లాడుతూ చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, మద్యం, గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు బానిసలై తమ భవిష్యత్తు పాడు చేసుకోకూడదని హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం డ్రగ్స్, గంజాయి నియంత్రణకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టి కఠిన చర్యలు తీసుకుంటోందని గుర్తుచేశారు. డ్రగ్స్ వినియోగం, విక్రయం, సరఫరా, గంజాయి పండించడం వంటి చర్యలు చట్టపరంగా తీవ్ర నేరాలని, వాటిలో ఇరుక్కుంటే తప్పించుకోవడం అసాధ్యమని స్పష్టం చేశారు. అలాగే రాత్రి వేళల్లో రహదారుల వెంట బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి ఇతరులకు ఇబ్బందులు కలిగించవద్దని, అలాంటి చర్యలు ప్రమాదాలకు దారితీస్తాయని హెచ్చరించారు. ఒక్కసారి పోలీస్ కేసుల్లో ఇరుక్కుంటే యువకుల భవిష్యత్తు అంధకారమవుతుందని, ఇలాంటి పరిస్థితులకు దూరంగా ఉండాలని సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ చూపి చెడు వ్యసనాలకు దూరంగా ఉండేలా క్రమంగా పర్యవేక్షించాలని విజ్ఞప్తి చేశారు.గ్రామాల్లోని యువజన సంఘాలు పోలీసులకు సహకరించి మత్తు నియంత్రణలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లో శాంతి భద్రతలు కాపాడేందుకు అందరూ సహకరించాలని, పండుగ ఆనందాన్ని సమైక్యంగా పంచుకోవాలని ఎస్ఐ దీకొండ రమేష్ ప్రజలను కోరారు.

## దానవాయిగూడెం కాలనీలో

# మహా అన్న ప్రసాద వితరణ

**• ముఖ్య అతిథులుగా పాల్గొన్న జిల్లా జైల్ సూపరిండెంట్ శ్రీధర్,రైల్వే ఆర్పీఎఫ్ సిఐ సురేష్ గౌడ్**





**ఖమ్మం,సెప్టెంబర్ 1 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):**ఖమ్మం జిల్లా దానవాయిగూడెం 59వ డివిజన్ లలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బచ్చలకూరి వెంకటేష్ ఆధ్వర్యంలో బుధవారం అమ్మవారి మండపాలలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఖమ్మం జిల్లా జైల్ సూపర్ డెంట్ శ్రీధర్,ఖమ్మం రైల్వే ఆర్పిఎఫ్ సీఐ సురేష్ గౌడ్,59వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చల్లా కృష్ణ,బీ ఆర్ఎస్ నాయకులు దామల్ల రవి, పాల్గొనీ ఆ అమ్మవారి మండపంలో పూజా కార్యక్రమాలతో అమ్మవారికి నైవేద్యం అందించి తదనంతరం అన్న ప్రసాద వితరణను ప్రారంభించడం జరిగింది. వారు మాట్లాడుతూ మండపాల వద్ద జరిగే పూజలు, సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు అన్నదాన కార్యక్రమాలు నవరాత్రులకు ప్రత్యేక శోభను తీసుకొచ్చాయన్నారు. ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలలో బాగంగా అమ్మవారి మండపాల కమిటీలు, స్వచ్ఛంద సంస్థలు, భక్తులకు పెద్ద ఎత్తున అన్న ప్రసాద వితన కార్యక్రమాలు నిర్వహించడాన్ని హర్షించారు. ఇటువంటి సేవ దృక్పధ కార్యక్రమం నిర్వహిస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులకు అభినందనలు శుభాకాంక్షలు తెలియజేస్తూ వారికి అమ్మవారి ఆశీస్సులు కలగాలని వారు వారి కుటుంబాల సుఖశాంతులతో నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండపాల ఉత్సవ కమిటీ సభ్యులు, డివిజన్ ప్రజలు, అమ్మవారి వస్త్ర, కలశంబు, అన్నదాత, అమ్మవారికి సంబంధించిన మరికొన్ని కార్యక్రమాలకు సంబంధించి దాతలు, పిల్లలు పాల్గొన్నారు.

# దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలకు పోనుగోటి రూ. 55 వేలు విరాళం





**వెల్గటూర్, సెప్టెంబర్ 01(పిసిడబ్ల్యూ న్యూస్):** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం పైడిపల్లి గ్రామంలో బజరంగ్ దళ్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దుర్గా దేవి నవరాత్రి ఉత్సవాలకు వెల్గటూర్ మాజీ ఎం.పీ.పీ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు పొనుగోటీ శ్రీనివాసరావు (పీ.ఎస్.ఆర్) 55వేల రుపాయలను బుధవారం విరాళంగా అందజేశారు. ఉత్సవ కమిటి సభ్యుల దుర్గ మాత విగ్రహం కావాలని పోనుగోటి శ్రీనివాస్ రావు దృష్టికి తీసుకు రాగా ఆయన తక్షణమే స్పందించి రూ.55 వేలు కమిటీ సభ్యులకు అంద జేసి హైందవ ధర్మ పరిరక్షణ పట్ల తనకు ఉన్న గౌరవాన్ని చాటుకున్నారు. మండలంలోని ఏ గ్రామంలో నైన ఆపద ఉండి సహాయం కావాలని కోరిన వారందరికి ఆర్థికంగా అండగా నిలుస్తున్నారు. మండలంలోని యువతకు సహాయ సహకారాలు అందిస్తూ అందరికీ పీఎస్ఆర్ ఆదర్శంగా నిలుస్తున్నారు. తొలి సారిగా అడిగిన వెంటనే అమ్మవారి విగ్రహ దాతగ మాకు విరాళం అందించి వెన్ను దన్నుగా నిలిచిన పీ.ఎస్.ఆర్ కు గ్రామానికి చెందిన బజరంగ్దళ్ యూత్ సభ్యులు జక్కుల శేఖర్, ఉడుత మధు రాజేష్ మహిళలు కృత్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టి డబ్ల్యజే (ఐ.జే.యూ ) స్టేట్ కౌన్సిల్ నంబర్ నక్క లక్ష్మణ్ యాదవ్,మాజీ సర్పంచ్ గోపు పోచయ్య, జూపాక కిరణ్,బయ్య సాగర్,రాపాక మహేందర్,వకుళ భరణం సత్యం,తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్‌లో ఘనంగా అభినందన సభ, కవిత్వ సమ్మేళనం







**వరంగల్, అక్టోబర్ 01(పిసిడబ్ల్యూ న్యూస్):** అప్నా వరంగల్.కామ్ ఆధ్వర్యంలో చార్బోలి హయత్ గెస్ట్ హౌస్‌లో డిప్యూటీ కలెక్టర్ ముహమ్మద్ విలాయత్ అలీ, ఎంపీడీఓ ముహమ్మద్ రయీసుల్లా విజయాలను పురస్కరించుకుని ఘనంగా అభినందన సభ మరియు కవిత్వ పఠనం జరిగింది. ప్రముఖులు, పండితులు, కవులు, ప్రజలు విస్తృతంగా పాల్గొన్నారు. హాఫీజ్ సయ్యద్ సాదిక్ హుస్సేన్ ఖురాన్ పఠనంతో ప్రారంభమైన ఈ కార్యక్రమంలో ముహమ్మద్ ముష్తాక్ హమ్ద్, నాత్ పఠనంతో ఆకట్టుకున్నారు. సభకు ముహమ్మద్ మషూక్ అధ్యక్షత వహించగా, కవిసమ్మేళనానికి విద్యావేత్త డాక్టర్ బహదూర్ అలీ సాహిబ్ అధ్యక్షత వహించారు. సమావేశాన్ని వహీద్ గుల్షన్ నడిపించారు.ప్రత్యేక అతిథిగా ముహమ్మద్ ఖ్వాజా యాకూబ్ షా చిష్తి హాజరై విజయవంతమైన అధికారులను అభినందించారు. అనంతరం డిప్యూటీ కలెక్టర్ విలాయత్ అలీ, ఎంపీడీఓ రయీసుల్లా తమ విజయయాత్ర, కృషి, పట్టుదల గురించి భావోద్వేగంగా పంచుకున్నారు. విద్యార్థులకు పట్టుదలే విజయానికి మార్గమని సూచించారు. ఈ సందర్భంగా మౌలానా ఫసియుద్దీన్ ఖాస్మి, ఎం.ఎ. సుభాన్, ముహమ్మద్ అబ్దుల్ అలీ జుబైర్, ముహమ్మద్ సర్వర్, అబ్దుల్ కహార్, ప్రొఫెసర్ అహ్మద్ హుస్సేన్ ఖియాల్, న్యాయవాది ఖలీల్ రబ్బానీ తదితరులు హాజరై అభినందనలు తెలిపారు. ప్రొఫెసర్ అహ్మద్ హుస్సేన్ ఖియాల్, వహీద్ గుల్షన్, అమీరుద్దీన్ అమీర్, హమీద్ అక్సి తదితర కవులు కవిత్వంతో సభను అలరించారు. విజయవంతమైన అధికారుల తల్లిదండ్రులను పూలు, శాలువాలతో సత్కరించారు.కార్యక్రమ విజయానికి ముహమ్మద్ మునవ్వరుద్దీన్ (4TV), M.F. బేగ్ రియాజ్ (అప్నా వరంగల్.కామ్), ముహమ్మద్ సాజిద్, షేక్ జావేద్ అన్సారీ, ముహమ్మద్ ముష్తాక్ ముఖ్య పాత్ర పోషించారు.

# ఏటూర్ నాగారం మండలం నానమ్మల పెన్షన్ డబ్బులతో నన్ను చదివించారు'

**ములుగు,అక్టోబర్ 01(పిసిడబ్ల్యూ న్యూస్):** చదువుకు పేదరికం అడ్డు కాదని ములుగు జిల్లా ఏటూరునాగారానికి చెందిన దైనంపల్లి ప్రవీణ్ కుమార్ నిరూపించారు. ఇటీవల గ్రూప్-1 డీఎస్పీ జాబ్ సాధించిన ఆయన మాట్లాడారు. చిన్నతనంలోనే తాను తల్లిదండ్రులను కోల్పోయి ఇద్దరు నానమ్మల పెన్షన్ డబ్బులతో చదువుకున్నట్లు చెప్పారు. వారి ప్రోత్సాహంతో ప్రభుత్వ విద్యాలయాల్లో చదివి, కష్టపడి ప్రిపేరై గ్రూప్-1లో 105 ర్యాంకుతో డీఎస్పీగా ఉద్యోగం సాధించానన్నారు.



# కార్మికోద్యమ చరిత్రలో అతివాదులకు, అరాచక శక్తులకు చోటు లేదు...

**• కామ్రేడ్ కుమారస్వామి లేని లోటు సింగరేణిలో స్పష్టంగా ఉన్నది • సింగరేణిలో విశాల ఐక్య పోరాటాల నిర్మాణం జరగాలి**




**గోదావరిఖని,అక్టోబర్01(పీసీడబ్ల్యూ న్యూస్):** ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా TUCI,CPI ML మాస్ లైన్ ప్రజాపంథా ఆధ్వర్యంలో ఎన్టిపిసి ఆఫీసులో కామ్రేడ్ కుమారస్వామి 34వ వర్ధంతి సభను నిర్వహించడం జరిగింది. కుమారస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా పెద్దపెల్లి డివిజన్ కార్యదర్శి తోకల రమేష్ టి యు సి ఐ, పెద్దపెల్లి జిల్లా కార్యదర్శి ఈసంపల్లి రాజేందర్ లు మాట్లాడుతూ. 1991లో కొంతమంది అరాచక శక్తులు విప్లవం ముసుగులో అతి కిరాతకంగా కామ్రేడ్ కుమారస్వామిని హత్య చేయడం జరిగింది. కార్మికోద్యమ చరిత్రలో అతివాదానికి, అరాచక శక్తులకు చోటు లేదు. కామ్రేడ్ కుమారస్వామి హత్య ద్వారా విప్లవోద్యమాన్ని అణిచివేయాలనుకున్న శక్తులకు నిరాశే ఎదురయింది. సింగరేణిలో ఆనాడు యాజమాన్యం కార్మికులను వెట్టి చాకిరి పనులు చేపిస్తూ కట్టు బానిసలుగా చూసే యాజమాన్యాలకు వ్యతిరేకంగాబొగ్గు గని కార్మికుల సమస్యల పై నిరంతరం పోరాటాలను నడిపిన నిజమైన కమ్యూనిస్టు కార్మిక నేత కుమారస్వామి అని అన్నారు. కార్మికొద్యమాలకు మాత్రమే తన జీవితాన్ని అంకితమిచ్చిన కార్మిక నేత నికార్సైన కార్మికోధ్యమ నేత నేడు సింగరేణిలో లేకపోవడం తీవ్రమైన లోటు. సింగరేణిలో నేడు ఉన్న పరిస్థితుల్లో విశాల ఐక్య పోరాటాల నివారణ జరగాలి. ప్రాథమిక హక్కులను సైతం అరిస్తున్న యాజమాన్యానికి వ్యతిరేకంగా బలమైన పోరాటాలు నిర్మించాలి. దసరా సెలవులు మార్చే అవకాశమున్నప్పటికీ యాజమాన్యం ఆ విధమైన చర్యలు తీసుకోలేదు. గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలు చిత్తశుద్ధితో పోరాటాలు నిర్వహించాలి. అన్ని సంఘాలను వేదికలను ఐక్యం చేయాలి యాజమాన్యంపై పోరాటాన్ని కొనసాగించాలి కార్మికోద్యమాల్ని అనచడానికి రాజ్యం తీవ్రమైన నిర్బంధాన్ని అమలు చేస్తూ, ఏదో ఒక రూపంలో కార్మిక ఉద్యమాలను అణచివేసే కుట్రలకు దిగుతుందన్నారు. వాటిని ఎదుర్కొని కార్మికుల పోరాటాలను కామ్రేడ్ కుమార్ స్వామి అందించిన పోరాటస్ఫూర్తితో మరింతగా ముందుకు తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ వర్ధంతి సభకు సిపిఐ ఎంఎల్, మాస్ లైన్ ప్రజాపంథా, టి యు సి ఐ పెద్దపెల్లి జిల్లా నాయకులు మార్త రాములు, పుల్లూరి నాగభూషణం, తూళ్ళ శంకర్, ఇనుగాల రాజేశ్వర్ చిలుక రాజు తాండ్ర ఓదెలు, కలువల రాయమల్లు సోమిడి పెంటయ్య, క్యాదాసి సురేష్ పాల్గొన్నారు.

---

# ప్రజల్లోకి వెళ్ళండి...నేటి కాంగ్రెస్ సర్కార్ మోసం, నాటి టిఆర్ఎస్ సర్కార్ దోపిడిపై గళమెత్తండి..

**- గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులన్నీ మోది ప్రభుత్వం చేస్తున్నవే...**

**- కాంగ్రెస్, బిఆర్ఎస్‌లను నమ్మే పరిస్థితి లేదు...**

**- బిజెపి వైపు ప్రజలంతా చూస్తున్నారు... ఎమ్మెల్సీ ఎన్నికలతో బిజెపి శక్తి చాటి చెప్పాం...**

**- స్థానిక సంస్థల ఎన్నికల్లో కాషాయ జెండా రెపరెపలాడించాలి.. బిజెపి సత్తా చాటి చెప్పాలి..**

**- కరీంనగర్ బిజెపి ముఖ్య నేతల సమావేశంలో స్టేట్ చీఫ్ రామచందర్ రావు వ్యాఖ్యలు..**





**కరీంనగర్,అక్టోబర్01(పీసీడబ్ల్యూ న్యూస్):** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల కోసం పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని,ఆరు గ్యారెంటీలతో, 420 హామీలతో ప్రజలను మోసం చేసిన నేటి కాంగ్రెస్ ప్రభుత్వ తీరును, అధికారంలో ఉండి అడ్డగోలుగా రాష్ట్రాన్ని దోచుకున్న బి ఆర్ ఎస్ వ్యవహారాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు అన్నారు. కరీంనగర్ బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అధ్యక్షతన బుధవారం రోజున పార్లమెంటు కార్యాలయంలో జరగబోయేస్థానిక సంస్థల ఎన్నికల కోసం పార్టీ ముఖ్య నేతలు, మండల అధ్యక్షులు, ప్రబారీలు, ఇన్చార్జిలతో సమావేశం నిర్వహించారు. ఇట్టి సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రామచందర్ రావు స్థానిక సంస్థల ఎన్నికల పై పార్టీ శ్రేణులకు దిశ నిర్దేశం చేశారు. దేశాన్ని 60 ఏళ్లు ఏలిన కాంగ్రెస్ పార్టీ గ్రామాల అభివృద్ధి కోసం చేసిందేమిలేదని విమర్శించారు. 2014లో అధికారంలోకి వచ్చిన బిజెపి మోడీ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం కట్టుబడి పనిచేస్తుందని తెలిపారు. నేడు గ్రామపంచాయతీలో జరుగుతున్న ప్రతి ఒక్క అభివృద్ధి కార్యక్రమాలన్నీ మోది ప్రభుత్వమే చేస్తున్నవేనన్నారు. గ్రామ పాలన వ్యవస్థ కాంగ్రెస్ పాలనలో అస్తవ్యస్తంగా మారిందన్నారు. గ్రామాల్లో సమస్యలు రాజ్యమేలుతున్న అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాల సమయం కావస్తున్న పంచాయతీలకు స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించడానికి కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం భయపడుతుందన్నారు. ఎందుకంటే 6 గ్యారంటీలు, లెక్కలేని హామీలతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ కు స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలనే ఆలోచనలో ప్రజలందరూ ఉన్నారని తెలిపారు. గత బిఆర్ఎస్ , నేటి కాంగ్రెస్ ప్రభుత్వ పాలన తీరు ప్రజలకు అర్థమైందని , ఆ రెండు పార్టీల పై ప్రజానీకానికి విశ్వాసం లేదని, ఎవరు ఆ పార్టీలను నమ్మేస్థితిలో లేరని తెలిపారు. దేశప్రజలంతా బిజెపి నరేంద్ర మోది నాయకత్వంపై నమ్మకం , విశ్వాసంతో ఉన్నారని తెలిపారు. తెలంగాణలో కూడా ప్రజలంతా బిజెపి వైపు చూస్తున్నారన్నారు. లోగడ జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలే ఎందుకు నిదర్శనమన్నారు. ప్రజలు బిజెపిపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా, జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి సత్తా చాటి చెప్పడానికి పార్టీ శ్రేణులంతా తగిన కృషి చేయలన్నారు. జరగబోయే జడ్పిటిసి, ఎంపిటిసి, సర్పంచ్ ఎన్నికల సమరంలో కాషాయ జెండా రెపరెపలాడించడానికి తగిన కార్యచరణతో ముందు కొనసాగాలని తెలిపారు. అనంతరం ఎమ్మెల్సీ అంజిరెడ్డి మాట్లాడారు. ఇట్టి సమావేశంలో రాష్ట్ర బిజెపి ప్రధాన కార్యదర్శి గౌతమ్ రావు, చీఫ్ స్పోక్స్ పర్సన్ ఎన్ వి సుభాష్, బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్యే బుడిగే శోభ, తాజా మాజీ మేయర్ సునీల్ రావు, మాజీ జిల్లా అధ్యక్షులు బాస సత్యనారాయణ రావు, రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, కరీంనగర్, రాజన్న సిరిసిల్ల జిల్లా పదాధికారులు, ముఖ్య నేతలు పాల్గొన్నారు.

---


# సేవా మార్గానికి ప్రతిరూపం ‘భీమా జూయాలరీస్’



**‘భీమా జూయాలరీస్’ మొదటి వార్షికోత్సవం సందర్భంగా బ్లడ్ డొనేషన్ క్యాంప్**

**డిసిహెచ్ఎస్ డాక్టర్ రాజశేఖర్ గౌడ్**

**బ్రాంచ్ మేనేజర్ మోహన్ కృష్ణ**



**ఖమ్మం ప్రతినిధి, అక్టోబర్ 1 (పిసిడబ్ల్యూ న్యూస్) :** సేవా మార్గానికి ప్రతిరూపం ‘భీమా జూయాలరీస్’ అని డిసిహెచ్ఎస్ డాక్టర్ రాజశేఖర్ గౌడ్ అన్నారు. ఖమ్మం నగరంలోని బీమా జూయాలరీస్ నందు మొదటి సంవత్సరం వార్షికోత్సవం సందర్భంగా బుధవారం బ్లడ్ డొనేషన్ క్యాంప్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజశేఖర్ గౌడ్ మాట్లాడుతూ... బీమా జూయాలరీస్ వారు వ్యాపార దృక్పథంలో ఉన్నప్పటికీ రక్తదానం మహాదానం అని బ్లడ్ డొనేషన్ క్యాంపు ఏర్పాటుచేసి ఇతరులకు ప్రాణదానం చేయటం గొప్ప గర్వించదగ్గ విషయం అన్నారు. ఖమ్మం వైద్య ఆరోగ్య శాఖ తరపున వారికి శుభాకాంక్షలు తెలియజేయుచున్నానన్నారు. ఈ సందర్భంగా బ్రాంచ్ మేనేజర్ మోహన్ కృష్ణ మాట్లాడుతూ... తమ బీమా జూయాలరీస్ బ్రాంచ్ తరపున బ్లడ్ డొనేషన్ క్యాంప్ ఏర్పాటు చేయడం పట్ల ఎంతో సంతోషంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరు కూడా రక్తదానం చేయాలని, రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని పిలుపునిచ్చారు. ఇదేవిధంగా ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి రక్తదానం చేయాలని అన్నారు. బీమా జూయాలరీస్ డిప్యూటీ మేనేజర్ లింగస్వామి, వెంకటరమణ, శివ, తదితరులు పాల్గొన్నారు.

---

## అశోక్ గౌడ్‌కు ముందస్తు శుభాకాంక్షలు తెలిపిన జిల్లా లీగల్ సెల్ బాధ్యతలు...



**కరీంనగర్,అక్టోబర్01(పీసీడబ్ల్యూ న్యూస్):** స్థానిక మంకమ్మతోట లోనీ టిపిసిసి లీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ నివాసానికి బుధవారం డిసిసి లీగల్ సెల్ మీడియా కన్వీనర్ కొత్త ప్రకాశ్, వైస్ ప్రెసిడెంట్ కొత్త నర్సింహ రెడ్డి, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ పంజాల కుమార స్వామి కలిసి ముందస్తు విజయ దశమి శుభాకాంక్షలు తెలిపారు. రానున్న రోజుల్లో అశోక్ గౌడ్ ఉన్నత స్థాయి పదవులు చేపట్టాలని ఆశిస్తున్నామన్నారు.

## ఖానాపూరం మండల ప్రజలకు దసరా,గాంధీ జయంతి శుభాకాంక్షలు

**దసరాకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తగా ఉండాలి: ఎస్ఐ సిహెచ్ రఘుపతి...**




**ఖానాపురం అక్టోబర్ 01(పీసీడబ్ల్యూ న్యూస్):** ఖానాపురం మండలంలోని గ్రామాలలో నేడు జరగబోయే దసరా కార్యక్రమాలకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తగా ఉండాలని ప్రజలకు ఖానాపురం ఎస్ఐ సిహెచ్ రఘుపతి తెలిపారు. అలాగే గాంధీ జయంతి సందర్భంగా ప్రజలందరికీ గాంధీ జయంతి శుభాకాంక్షలు తెలుపుతూ వారు మాట్లాడుతూ మద్యం మాంసం అన్నిటికి దూరంగా ఉండి స్నేహ సంబంధాలతో కలిసి మెలిసి ఉండాలని, దసరా పండుగను మండల ప్రజలు సంతోషంగా జరుపుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఎలాంటి అవాంఛనీయమైన సంఘటనలు జరిగిన చట్టపరమైన చర్యలు తీసుకోబడును అని అన్నారు.

## ఎన్నారం గ్రామంలో మహిషాసురమర్దినీ దేవిగా పూజలు అందుకున్న అమ్మవారు

**- కొండూరు శంకర్ భవాని**



**రామన్నపేట అక్టోబర్ 01(పీసీడబ్ల్యూ న్యూస్):** ఎన్నారం గ్రామంలో మహిసాసుర మర్దిని దేవిగా అమ్మవారు పూజలు అందుకున్నారు దంపతులు అంబాల నరసింహ దంపతులు , పలుచం కనకయ్యదంపతులు పూజలో పాల్గొన్నారు కమిటీ సభ్యులు సురేష్ నరేష్ శేఖర్ అంబికా వైష్ణవి వసంత శ్రీనివాస్ యోగానంద శివ మల్లేష్ గ్రామ ప్రజలు భక్తులు పాల్గొన్నారు

## అవకాశం ఇవ్వండి గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తా...

**నాణ్యమైన విద్య నాణ్యమైన వైద్యం అందించడమే లక్ష్యంగా పనిచేస్తా...**

**ఇంద్రపాలనగరం గ్రామ ప్రజలకు దసరా శుభాకాంక్షలు**

**గ్రామ శాఖ అధ్యక్షులు ఇంద్రపాలనగరం గర్దాసు విక్రమ్**

**రామన్నపేట అక్టోబర్ 01(పీసీడబ్ల్యూ న్యూస్):**



ఇంద్రపాలనగరం గ్రామ ప్రజలకు దసరా శుభాకాంక్షలు ఈ దసరా పండుగను గ్రామ ప్రజలు ఆనందంగా సంతోషంగా జరుపుకోవాలని ఆ దుర్గామాత అమ్మవారు గ్రామాన్ని చల్లగా చూడాలని గ్రామంలో ప్రతి ఒక్కరు ఆనందంగా ఆరోగ్యంగా ఆర్థికంగా ఉండాలని మనస్ఫూర్తిగా దుర్గామాతను వేడుకుంటూ దసరా శుభాకాంక్షలు తెలిపినారు

# స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా జిల్లా పోలీసు యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి

**పోలింగ్ స్టేషన్స్,లొకేషన్ లను సందర్శించి, పరిస్థితులను సమీక్షించాలి**

**చెడు నడత గలిగిన, గత ఎన్నికలలో అల్లర్లు సృష్టించిన వారిని బౌండ్ ఓవర్ చేయాలి**

**ఎన్నికలను ప్రభావితం చేసే మద్యం, డబ్బు అక్రమ రవాణా అరికట్టాలి**

**ఎన్నికల వేల ప్రజలలో నమ్మకాన్ని, ధైర్యాన్ని నింపడంలో పోలీసులు కీలక పాత్ర వహించాలి**

**వీడియో కాన్ఫరెన్స్‌లో పలు సూచనలు చేసిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్**





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 01 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు నోటిఫికేషన్ రావడంతో బుధవారం రోజు సంగారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయం నుండి అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్ మాట్లాడుతూ ఫ్రీ అండ్ ఫేర్ ఎన్నికల నిర్వాహణే లక్ష్యంగా, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరగడానికి ప్రతి ఒక్క అధికారి బాధ్యతగా యుతంగా వ్యవహరించాలని అన్నారు. ఎస్.హెచ్.ఓ లు, తమ ఏరియాలో గల అన్ని పోలింగ్ లొకేషన్స్, పోలింగ్ స్టేషన్స్, లను సందర్శించి, పోలింగ్ రోజు ఎలాంటి ఇబ్బందులు తలెటకుండా అన్నిరకాల ఏర్పాట్లను చేయించాలన్నారు. గత ఎన్నికలలో అల్లర్లు సృష్టించిన, వారిని సత్:ప్రవర్తన కోరుతూ ముందస్తు బౌండ్ ఓవర్ చేయాలని, ఎన్నికలను ప్రభావిత చేసే డబ్బు, మద్యం, మరే ఇతరములు అక్రమ రవాణా జరగడానికి విలులేకుండా ఎన్ఫోర్స్మెంట్ డ్యూటీలు నిర్వహించాలని అన్నారు. విలేజ్ పోలీసు అధికారి తమకు కేటాయించిన గ్రామాలపై పూర్తి అవగాహన కలిగి ముందస్తు సమాచారాన్ని సేకరించాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియ పట్ల సామాన్య ప్రజల్లో నమ్మకం కలిగించడంలో పోలీసులుగా మన భాద్యత ఎంతగానో ఉందన్నారు.ఎన్నికల నేపథ్యంలో ఏలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా, హింసాత్మక సంఘటనలు చోటు చేసుకోకుండా ఎన్నికలు శాంతియుతంగా జరిగే విధంగా కట్టుదిట్టమైన భద్రత చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళిని కట్టుదిట్టంగా అమలు చేయాలని,నగదు,మద్యం,యువతకు క్రికెట్ కిట్ లు మొదలగు ఉచిత పంపిణీలపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు.ఎలక్షన్ కోడ్ అమల్లో ఉన్నందున పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఎన్ఫోర్స్మెంట్ వర్క్ పకడ్బందీగా చేపట్టాలని, ఎవరైనా ఓటర్లను ప్రలోభపెట్టే ఏలాంటి చర్యలకు దిగిన సంబంధిత వ్యక్తులపై యం.సి.సి ఉల్లంగన కేసులు నమోదు చేయాలని అన్నారు. ఈ కాన్ఫరెన్స్ లో అదనపు.ఎస్పీ రఘునందన్ రావ్,ఇన్స్పెక్టర్స్,సదా నాగరాజు,ప్రవీణ్ రెడ్డి,రమేష్,తదితరులు ఉన్నారు.

## బీరంగూడలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

**- మహిళలతో కలిసి బతుకమ్మలో పాల్గొన్న కాట సుధా శ్రీనివాస్ గౌడ్**





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 01 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి జిల్లా పటాన్చెరువు నియోజకవర్గం అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని బీరంగూడ శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దేవస్థానంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు వైభవంగా నిర్వహించబడ్డాయి.ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు,అమీన్‌పూర్ 15వ వార్డ్ కౌన్సిలర్ కాట సుధా శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని మహిళలతో కలిసి బతుకమ్మ ఆడారు.

## అడిషనల్ డీసీపీ అడ్మిన్ రామానుజంను కలిసిన వలీ



**ఖమ్మం ప్రతినిధి, అక్టోబర్ 1 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ఖమ్మం అడిషనల్ డీసీపీ అడ్మిన్ గా భాద్యతలు స్వీకరించిన రామానుజంను 4వ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వలీ మర్యాదపూర్వకంగా కలిశారు. పోలీస్ కమిషనర్ కార్యాలయంలో బుధవారం అడిషనల్ డీసీపీ అడ్మిన్ రామానుజంను మర్యాద పూర్వకంగా కలసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేసిన ఖమ్మం 4వ డివిజన్ కు చెందిన బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వలీ.

## బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి, డా. సి లక్ష్మారెడ్డి మాతృమూర్తి చర్లకోల లక్ష్మమ్మ మృతి


**- ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేసిన మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్**



**షాద్ నగర్,అక్టోబర్ 1 (పిసిడబ్ల్యూ న్యూస్) :**

బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి, డా. సి లక్ష్మారెడ్డి గారి మాతృమూర్తి చర్లకోల లక్ష్మమ్మ మృతి సందర్భంగా లక్ష్మారెడ్డి గారికి , వారి కుటుంబ సభ్యులకు షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. ఇలాంటి కష్ట సమయంలో కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని ప్రసాదించాలని, లక్ష్మమ్మ గారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.

## వివిధ దేవి నవరాత్రుల మండపాలలో ఏర్పాటు చేసిన పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే చింత






**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 01 (పిసిడబ్ల్యూ న్యూస్):** శ్రీ మాత్రే అసోసియేషన్ ఆధ్వర్యంలో బసవేశ్వర మందిరంలో ప్రత్యేక పూజలుసంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో చిన్న బసవేశ్వర్ మందిరంలో శ్రీ మాత్రే అసోసియేషన్ ఆధ్వర్యంలో నవరత్నాల సందర్భంగా దుర్గామాత మండపం వద్ద ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.పూజ కార్యక్రమంలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి,హారతి కార్యక్రమంలో పాల్గొన్నారు.శ్రీ మాత్రే అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యేని శాలువాతో సన్మానించారు.నవరాత్రుల పర్వదినాల్లో దుర్గామాతను ఆరాధించడం ద్వారా సమాజానికి శాంతి, సుభిక్షం కలుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు.ప్రజలు ఐక్యంగా ఉండి మాత అశీస్సులు పొందాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో జీర్లపల్లి వెంకన్న, అజయ్, పెద్ద గౌడ్,ఉల్లిగడ్డల నాగు, కంది మల్లేశం, పాండు ఉన్నారు.సంగారెడ్డి బైపాస్ రోడ్డు వద్ద దుర్గ భవాని దేవాలయంలో ప్రత్యేక పూజలు. శ్రీ దేవి నవరాత్రుల సందర్భంగా సంగారెడ్డి పట్టణంలోని బైపాస్ శ్రీ జయ దుర్గ భవాని మాత దేవాలయంలో ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యేని ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాజీ సిడిసి చైర్మన్ బుచ్చిరెడ్డి మధుసూదన్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి ,శ్రీధర్ రెడ్డి, గొల్లంజనేయులు, ఆంజనేయులు,వెంకటేశం,అఖిల్, తదితరులు ఉన్నారు.

## ధర్మవిజయానికి ప్రతీక విజయదశమి

**ఖమ్మం ప్రజలకు బీజేపీ జిల్లా అధ్యక్షుడు నెల్లూరు కోటేశ్వరరావు శుభాకాంక్షలు**




**ఖమ్మం ప్రతినిధి, అక్టోబర్ 1 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ధర్మం అధర్మంపై గెలిచిన చారిత్రక ఘడియ... సత్యం అబద్ధాన్ని జయించిన పవిత్ర క్షణం%ౌ% సమాజంలో మేలుకి మార్గం చూపిన శుభదినం %–% అదే విజయదశమి. ఈ మహత్తర పర్వదినం సందర్భంగా ఖమ్మం జిల్లా ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపుతూ, ధర్మబలం మన ప్రతి ఇంటిని కాపాడాలని ఆకాంక్షిస్తున్నాను అని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు నెల్లూరు కోటేశ్వరరావు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విజయదశమి పండుగ మన భారతీయ సంస్కృతికి గర్వకారణం. రామచంద్రుడి బాణం రాక్షసత్వాన్ని నిర్మూలించినట్లే, మన జీవితాల్లోని చెడు, అబద్ధం, అన్యాయం తొలగిపోవాలని కోరుకుంటున్నానన్నారు. ధర్మాన్ని ఆశ్రయించినవారికి ఎప్పటికీ విజయం సొంతమవుతుందనే నమ్మకాన్ని ఈ పండుగ ప్రతి ఒక్కరికీ జ్ఞాపకం చేస్తుందని తెలిపారు. దసరా పండుగ మనకు ఇచ్చే ప్రధాన బోధ ఏమిటంటే, ఎంతటి విఘ్నాలు ఎదురైనా సత్యాన్ని వదలకపోతే విజయం తప్పక దక్కుతుంది. దుర్గాదేవి శక్తి, రాముడి ధర్మబలం మనకు ఇచ్చే మార్గదర్శకం ఇదే. ఖమ్మం జిల్లా ప్రజలు ఐక్యతతో, ధైర్యసాహసాలతో ముందుకు సాగి అభివృద్ధి సాధించాలని మనసారా ఆకాంక్షిస్తున్నాను. ప్రజల శ్రేయస్సు కోసం బీజేపీ ఎల్లప్పుడూ అంకితభావంతో కృషి చేస్తుందని నెల్లూరు కోటేశ్వరరావు స్పష్టం చేశారు. ఈ విజయదశమి పండుగ ప్రతి ఇంటిలో ఆనందం నింపాలి. సమాజంలో చెడు తుడిచిపెట్టుకొనిపోయి మేలే నిలవాలి. శాంతి, సమృద్ధి, సౌఖ్యం ప్రతి కుటుంబంలో వెల్లివిరియాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు నెల్లూరు కోటేశ్వరరావు తన హృదయపూర్వక శుభాకాంక్షలను అందించారు.

## జీవితానికి తుది అంకం మరణం, కానీ కొంతమంది జీవితాలు మరణం తర్వాత కూడా ప్రశ్నార్థకం..!

- సేవా గుణానికి నిలువెత్తు ప్రతిరూపం మాదిరి పృథ్విరాజ్
- ఎండీఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు మధు





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 01 (పిసిడబ్ల్యూ న్యూస్):**డబ్బు ఉన్నవాడు సేవ చేయడం ఒక సాధారణ గుణం,సేవ చేయాలనే మనసు ఉండడం అత్యున్నతమైన మహాగుణం. ఆ మహాగుణానికి నిజమైన ప్రతిరూపం మాదిరి పృథ్వీరాజ్. సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం ఇంద్రేశం మున్సిపల్ పరిధిలోని ఉన్న మదర్ మేరీ ఓల్డ్ ఏజ్ హోంలో సుమారు పది సంవత్సరాలుగా నివసిస్తున్న ఆర్యవైశ్య కులానికి చెందిన శివ అనే వృద్ధుడు మంగళవారం అర్ధరాత్రి కన్నుమూశారు. ఎండీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కో–ఫౌండర్ మాదిరి ప్రిథ్వీరాజ్, ఎండిఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు మధు స్వయంగా మృతుని అంత్యక్రియలు నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మధు మాట్లాడుతూ ఎండీఆర్ ఫౌండేషన్ ద్వారా ఇప్పటి వరకు 683 పైగా అనాథ మృతదేహాలకు గౌరవప్రదమైన అంత్యక్రియలు నిర్వహించగలిగాం. ఎండీఆర్ ఫౌండేషన్ ఉన్నంత వరకు ఎవరు ఒంటరిగా, అనాథగా చనిపోరాదు అనే ధ్యేయంతో ముందుకు సాగుతున్నాం. ప్రతి ఒక్కరి జీవితానికి విలువ ఉంది. వృద్ధులు, అనాథలు చివరి శ్వాస విడిచిన తర్వాత కూడా గౌరవంతో వీడ్కోలు ఇవ్వడం మా బాధ్యత. అలాగే ఫౌండేషన్ కార్యకలాపాలకు నిత్యం అండగా నిలుస్తున్న మాదిరి ప్రిథ్వీరాజ్, ఆయన కుటుంబానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.



# “జాతిపిత ఎవరు? నిజమైన దేశనాయకుడు ఎవరు?

## - గాంధీ , శాస్త్రి విశ్లేషణ”

**వాజేడు, అక్టోబర్ 1(పిసిడబ్ల్యూ న్యూస్):** మన భారత చరిత్రను ఎవరు ఎలా రాశారో మనం ఆలోచించాలి.కొంతమంది నాయకులను “మహాత్ములు” అని ఎత్తిపోతలేస్తారు,మరికొందరిని నిజ జీవితంలో చేసిన కృషి ఉన్నప్పటికీ, వెనుకకు నెట్టేస్తారు.అందులో మహాత్మా గాంధీ పేరు ఎప్పటికీ ముందే ఉంటుంది.అతన్ని “జాతిపిత” గా పిలుస్తారు.కానీ ఆయన నిజమైన పాత్ర ఏమిటి?అతను దేశానికి న్యాయం చేసాడా? లేక కొంతవరకు అన్యాయం కూడా చేసాడా?దీని పక్కనే నిలుస్తాడు లాల్ బహదూర్ శాస్త్రి.ఆయన సాదాసీదా వ్యక్తి.అయినా ఆయన నాయకత్వం దేశానికి ఒక కొత్త ఆత్మ ఇచ్చింది.ఆయన పేరు వింటే రైతు గౌరవం, జవాన్ ధైర్యం, దేశ గర్వం గుర్తుకొస్తాయి.అందుకే, మనం ఒక లోతైన పరిశీలన చేయాలి.గాంధీ - శాస్త్రి మధ్య వ్యత్యాసం ఏంటి?ఎవరు నిజంగా న్యాయం చేసారు?ఎవరు కొంతవరకు అన్యాయం చేసారు? **మహాత్మా గాంధీ - విజయాలు :** ముందుగా గాంధీ చేసిన మంచి విషయాలు చూద్దాం.ఆయన దేశ ప్రజలను ఒకే తాటిపైకి తెచ్చాడు.అహింసా సిద్ధాంతం ద్వారా ప్రపంచ దృష్టిని భారతదేశంపై పడేలా చేశాడు.చరఖా, స్వదేశీ ఉద్యమం ద్వారా స్వావలంబన అనే భావనను నాటాడు.1930లో చేసిన ఉప్పు సత్యాగ్రహం బ్రిటిష్‌ల గర్వాన్ని కదిలించింది.ఆయన నడిపిన ఉద్యమాలలో లక్షలాది మంది సాధారణ ప్రజలు పాలుపంచుకున్నారు.గాంధీకి ముందునుంచి స్వాతంత్ర్యం కోసం పోరాటం ఉన్నా,గాంధీ వచ్చిన తర్వాత అది జాతీయ స్థాయి ఉద్యమంగా మారింది.ఇవన్నీ ఆయన చేసిన సానుకూల కృషి.కానీ%ా% ఇవి సరిపోతాయా?దేశాన్ని నిజంగా విముక్తి చేయడానికి ఇవే సరిపోతాయా? **గాంధీ - వైఫల్యాలు :** గాంధీ విజయాల వెనుక కొన్నింటిని సున్నితంగా దాచేశారు.అవి బయట పెడితే ఆయనపై వేరే కోణంలో చర్చ మొదలవుతుంది. భగత్ సింగ్ ఉరిశిక్ష: భగత్ సింగ్ ఉరిశిక్షకు గురైనప్పుడు, మొత్తం దేశం గాంధీని చూసింది.బ్రిటిష్‌లతో చర్చల్లో ఆయనకు ఒత్తిడి పెట్టే అవకాశం ఉంది.కానీ గాంధీ ఆ దిశలో ముందడుగు వేయలేదు.ఫలితం - భగత్ సింగ్ ఉరిశిక్షకు గురయ్యాడు.చరిత్రకారులు అంటారు - గాంధీ నిశ్శబ్దం భగత్ సింగ్‌కు అన్యాయం చేసిందని.సుభాష్ చంద్రబోస్‌తో విభేదాలు: సుభాష్‌ను కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నుకున్నప్పుడు గాంధీ అంగీకరించలేదు. అతని మీద ఒత్తిడి తెచ్చి చివరికి బోస్ రాజీనామా చేశారు.అంటే గాంధీకి విప్లవకారి స్వభావం కలిగిన నాయకుడు వద్దనిపించింది. విభజన విషయంలో వైఫల్యం:భారతదేశం విభజన కాలేదని గాంధీ చాలా సార్లు చెప్పారు.కానీ చివరికి విభజన ఆగలేదు.లక్షలాది మంది చనిపోయారు, కోట్లాది మంది ఇళ్లను వదిలారు.గాంధీ విభజనను ఆపలేకపోవడం చరిత్రలో ఒక పెద్ద వైఫల్యం. **బ్రిటిష్‌లకు బఫర్‌గా వ్యవహరించడం:** చరిత్రలో కొందరు అంటారు - గాంధీ నిజానికి బ్రిటిష్‌లకు అనుకూలంగా పనిచేశారని.ప్రజల కోపాన్ని చల్లార్చి, బ్రిటిష్‌లకు సమయం కొనిపెట్టారని.ఈ అభిప్రాయం పుస్తకాలలో రాయరు. కానీ అనేక విప్లవకారులు చెప్పిన వాస్తవం. **విప్లవకారులు మరియు గాంధీ :** భారత స్వాతంత్ర్య పోరాటంలో గాంధీ అహింస, సత్యాగ్రహం మార్గం చూపగా,భగత్ సింగ్, చంద్‌శేఖర్ ఆజాద్, సుభాష్ చంద్రబోస్, ఉదమ్ సింగ్ వంటి విప్లవకారులు శస్త్రపూర్వక పోరాటం నమ్మారు. **భగత్ సింగ్ అభిప్రాయం :** భగత్ సింగ్ అహింసకు వ్యతిరేకి కాదు.కానీ ఆయన అన్నది:“బ్రిటిష్ దోపిడీ యంత్రాంగాన్ని మాటలతో కూల్చలేం. దానికి గట్టి దెబ్బ అవసరం.”గాంధీ భగత్ సింగ్‌ను రక్షించేందుకు ముందడుగు వేయకపోవడంతో విప్లవకారుల హృదయంలో పెద్ద గాయం మిగిలింది.గాంధీతో విభేదాలు అప్పట్లో చాలా ఎక్కువయ్యాయి. **సుభాష్ చంద్రబోస్ అభిప్రాయం :** బోస్ గాంధీకి గౌరవం ఇచ్చేవాడు. కానీ ఆయనతో ఎప్పుడూ విభేదించేవాడు. **బోస్ అన్నది:** “గాంధీ ఆలోచనలు ఆధ్యాత్మికం, కానీ స్వాతంత్ర్యం కోసం అవి సరిపోవు. బ్రిటిష్‌ను బలవంతంగా తరిమేయాలి.”గాంధీ మాత్రం బోస్‌ను కాంగ్రెస్ నుంచి బయటకు నెట్టాడు.బోస్ తరువాత ఐఎన్ఏ (ఆజాద్ హింద్ ఫౌజ్) ఏర్పాటు చేశాడు.అదే బ్రిటిష్ పాలకులకు పెద్ద భయం కలిగించింది. **చంద్‌శేఖర్ ఆజాద్ :** ఆజాద్ స్పష్టంగా అన్నాడు:“గాంధీ మార్గం బలహీనత. అహింసా పేరుతో ఆయన దేశంలోని కోపాన్ని ఆపేస్తున్నారు.”ఆజాద్ గాంధీతో ఎప్పుడూ కలిసి నడవలేదు. **ఉదమ్ సింగ్ :** జలియన్‌వాలా బాగ్ నరమేధానికి బాధ్యుడైన మైఖేల్ ఓ’డ్వైర్‌ను లండన్‌లో హత్య చేసిన ఉదమ్ సింగ్‌కి కూడా గాంధీ మద్దతు ఇవ్వలేదు.గాంధీ దీనిని “హింసాత్మక చర్య” అని తేలిగ్గా తిప్పికొట్టాడు.ఇలా చూస్తే, విప్లవకారులందరూ గాంధీకి గౌరవం ఇచ్చినా, ఆయన మార్గం దేశానికి స్వేచ్ఛ త్వరగా తేవదని నమ్మలేదు.అందుకే గాంధీని వారు “ప్రజా నాయకుడు”గా చూసినా, “విమోచకుడు”గా చూడలేదు. **గాంధీ - బ్రిటిష్ సంబంధాల వెనుక రహస్యాలు :** ఇది పాఠ్యపుస్తకాలలో ఎప్పుడూ రాయరు.కానీ పరిశోధకులు, చరిత్రకారులు చెప్పిన గుట్టు బయట పెడితే నిజం అర్థమవుతుంది. **రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్ (లండన్):** 1931లో గాంధీ లండన్‌కి వెళ్లాడు.బ్రిటిష్ పాలకులతో స్నేహపూర్వకంగా మాట్లాడాడు.ఆయనను ఒక “రాజకీయ భాగస్వామి”గా వారు చూసారు, “శత్రువు”గా కాదు.1922లో గాంధీ అసహకార ఉద్యమాన్ని ఒక్కసారిగా ఆపేశారు (చౌరీచౌర ఘటన తర్వాత).ఇది బ్రిటిష్‌లకు ఊపిరి పీల్చుకునే అవకాశం ఇచ్చింది.ప్రతి సారి ప్రజల కోపం ఉప్పొంగితే, గాంధీ ఉద్యమం వెనక్కి తీసుకున్నారు.విప్లవకారులపై గాంధీ ధోరణి:భగత్ సింగ్, బోస్ లాంటి వాళ్లు బ్రిటిష్ పాలకులను వణికిస్తుంటే,గాంధీ వారిని “తప్పు మార్గంలో ఉన్నవారు” అని అన్నాడు.ఇది బ్రిటిష్‌లకు అనుకూలం.బ్రిటిష్ ప్రధానమంత్రి విన్స్టన్ చర్చిల్ గాంధీ గురించి ఇలా అన్నాడు: “ఈ అర్ధనగ్న ఫకీర్ మనల్ని నైతికంగా ఇబ్బంది పెడుతున్నాడు. కానీ అతనితో వ్యవహరించడం కష్టం కాదు.”అంటే, బ్రిటిష్ పాలకులు కూడా గాంధీని ప్రమాదకర విప్లవకారిగా కాదు, నైతిక ఒత్తిడిగా మాత్రమే చూశారు.స్వాతంత్ర్యం వచ్చిన అసలు కారణం:రెండో ప్రపంచ యుద్ధం తర్వాత బ్రిటిష్ ఆర్థికంగా కూలిపోయారు.ఐఎన్ఏ తిరుగుబాటు, నౌకాదళ తిరుగుబాటు వారిని వణికించింది.గాంధీ ఒత్తిడి వల్ల కాకుండా, ప్రపంచ పరిస్థితుల వల్లే స్వాతంత్ర్యం వచ్చింది అని అనేక చరిత్రకారులు స్పష్టం చేస్తున్నారు. సాదాసీదా మనిషి - శాస్త్రి 2 లోకేషన్, యాక్టివ్ రాజకీయ కుటుంబంలో పుట్టారు కాబట్టి కాదు.సాధారణ కుటుంబం, కూలి కుటుంబం.చిన్న వయస్సులోనే సాధారణ విలువలు, కష్టపాటు జీవితం నేర్చుకున్నారు.చదువు కొనసాగిస్తూ, రైతుల సమస్యలను, పేదల బాధలను దగ్గర నుంచి చూశారు.ఆయన జీవితంలో ఎప్పుడూ వాస్తవానికి దూరంగా, లగడపట్టికతో రాజకీయాలు చేయలేదు. **రాజకీయ ప్రస్థానం :** 1920-30 దశకంలో శాస్త్రి కాంగ్రెస్ కార్యకర్త అయ్యారు.ఆయన లక్ష్యం - ప్రజల జీవన ప్రమాణం పెంచడం. సులభమైన మార్గాలు, వ్యక్తిగత లాభాలు ఆయనకు అవసరం లేదు.దేశంలో రాజకీయ సమస్యలు, ఆర్థిక సమస్యలు - అన్ని సందర్భాల్లో ప్రజల మేలు మాత్రమే ఆయన దృష్టిలో. “జై జవాన్ - జై కిసాన్” శాస్త్రి ప్రధాన మంత్రి అయ్యాక, దేశ ఆర్థిక వ్యవస్థను, సైన్యం ధైర్యాన్ని, రైతుల గౌరవాన్ని పెంచడం లక్ష్యంగా పెట్టుకున్నారు.“జై జవాన్ - జై కిసాన్” స్లోగన్ - కేవలం నినాదం కాదు. **జవాన్: దేశ రక్షకుడు, సైనిక శక్తి.కిసాన్ :** అన్నం ఉత్పత్తి, రైతు శక్తి. **ఆయన చెప్పేది:** రైతు బలంగా ఉంటే, సైనికుడు ధైర్యంగా ఉంటుంది.రైతులు గౌరవంతో, సైనికులు ధైర్యంతో ఉంటే, దేశం ఎప్పుడూ మలుపు తీయదు.1965 పాకిస్తాన్‌తో యుద్ధం జరిగింది.అప్పట్లో దేశంలో ఆహార సంక్షోభం, ఖర్చు సమస్యలు, రాజకీయ ఒత్తిడులు - అన్నీ ఉన్నాయి.కానీ శాస్త్రి:వెనుకడుగు వేయకుండా సైన్యాన్ని ప్రేరేపించాడు. ప్రజలను ఏకీభవం చేసి, ఒక్క సైనికుడు కూడా భయపడకుండా చూసాడు.“మనమే తినేది తగ్గించుకుందాం, కానీ దేశ భద్రత వెనక్కి పోవద్దు” అని చెప్పారు.యుద్ధ సమయంలో ప్రజలు, రైతులు, సైనికులు ఆయన కృషిని గాఢంగా గుర్తు చేసుకున్నారు.శాస్త్రి పాలనలో యుద్ధం తర్వాత కూడా ఆర్థిక వ్యవస్థ, రైతు ఉత్పత్తి, సైన్య ధైర్యం - ఏవీ దెబ్బతీనలేదు.గాంధీ గ్రామీణ ఆలోచనలో ఉండగా, శాస్త్రి వ్యవసాయంలో కొత్త పద్ధతులు, గ్రీన్ రివల్యూషన్ బాటలు చూపించారు.పేద రైతు, సైనికులు, నిరుద్యోగులు -వారందరికీ ఆయన పని.“జాతీయ బలమే ప్రజల బలం” అన్న సిద్ధాంతం ఆయన కృషిలో ప్రతిబింబించింది. తాష్కెంట్ ఒప్పందం - **రహస్యాలు :** 1966 జనవరిలో, పాకిస్తాన్‌తో యుద్ధం ముగియడంతో శాస్త్రి తాష్కెంట్ ఒప్పందంకు బయలుదేరారు.ఒప్పందం పైన, కొన్ని రాజకీయ ఒత్తిడులు ఉండేవి:సైన్యాధికారి, మంత్రి, విదేశాంగ శాఖ - చాలా అభ్యంతరాలు.పాకిస్తాన్ ప్రభుత్వ ప్రతినిధులు కూడా వెనుకపక్కా ఒత్తిడి.శాస్త్రి దీన్ని ఎప్పుడూ ప్రజల ముందు రహస్యంగా నిర్వహించారు. చరిత్రకారులు అంటారు: ఒప్పందం కుదిరితే దేశానికి శాంతి, కాని వ్యక్తిగత, రాజకీయ, అంతర్జాతీయ ఒత్తిడులు కూడా ఉన్నాయి. **రహస్యాలు:** ఒప్పందం ముందే శాస్త్రి ఆరోగ్యం దురబలంగా ఉంది.కొన్ని స్రవంతులు, ఆహారాలు, ప్రయాణసౌకర్యాలు - నియంత్రణలో ఉండలేదు.ఇది ఆయన మరణానికి కొన్ని “అనుమానాస్పద పరిస్థితులు” సృష్టించాయి.తాష్కెంట్‌లో శాస్త్రి మరణించారు. మరణ రాత్రి: కుటుంబ సభ్యులు, సైనికులు, అధికారులూ కనిపించలేదు.శరీరంపై నీలి మచ్చలు కుటుంబం పేర్కొంది.దహనం చాలా వేగంగా జరిగింది, పూర్తి విచారణ లేదు.చరిత్రకారుల అభిప్రాయం:“అంతర్జాతీయ రాజకీయ ఒత్తిడి, దేశ లోపలి రాజకీయ వ్యత్యాసాలు” ఆయన మరణానికి కారణం అయ్యాయేమో అని. **పత్రికల్లో ఎప్పుడూ ప్రస్తావించని నిజం:** శాస్త్రి మరణం తరువాత, ఆయన విధానాలను కొనసాగించడం కోసం కొన్ని మార్గదర్శకాలు రహస్యంగా అమలు అయ్యాయి.ఆయన రైతు, సైనిక, పేదల కోసం చేసిన పని కొనసాగింది, కానీ మరణం తర్వాత దేశ రాజకీయ వర్గాలు వాడి ప్రభావాన్ని అణచాలని ప్రయత్నించాయి.నేటి భారతదేశానికి వారసత్వం మహాత్మా గాంధీఅహింసా, సత్యాగ్రహం - ప్రపంచ దృష్టిలో భారత్ పేరు.కానీ దేశంలో విభజన, రాజకీయ కొంతమంది వ్యక్తుల మోసాలు - ఈ కోణంలో గాంధీ కొంత వెనుకబడినవాడు.లాల్ బహదూర్ శాస్త్రిరైతు గౌరవం, సైనిక ధైర్యం, దేశ గౌరవం - నేటి భారతదేశంలో స్పష్టంగా కనిపిస్తున్నవి.గ్రీన్ రివల్యూషన్, సైనిక, రైతు బల - ఆయన దృష్టి వల్లనే దేశం ప్రగతిశీలంగా నిలిచింది.నేటి యువత, విద్యార్థులు, జవాన్లు, రైతులు - శాస్త్రి జీవితం, ఆలోచనలు, విధానాలు అనుసరించదగినవి. గాంధీ చేసిన మంచి విషయాలు అనేకం ఉన్నా,ఆయన వైఫల్యాలు, నిర్ణయాలు, నిశ్శబ్దం - ఇవి దేశానికి అన్యాయం కూడా చేశాయి.అంటే, గాంధీ దేశానికి పాక్షిక న్యాయం - పాక్షిక అన్యాయం చేసినవాడు.అయితే చరిత్రలో ఆయనను “జాతిపిత”గా మాత్రమే నిలబెట్టారు.గాంధీ విప్లవకారులను నిరుత్సాహపరిచాడు. ఆయన బ్రిటిష్‌లతో మితమైన సంబంధం కొనసాగించాడు.ఆయన ఉద్యమాలు కొన్ని సార్లు స్వాతంత్ర్య పోరాటాన్ని ముందుకు నెట్టినా, కొన్ని సార్లు వెనక్కి లాగాయి.అందుకే చరిత్రలో ఒక కొత్త కోణం వస్తుంది: గాంధీ - ఒకవైపు ప్రజలను ఐక్యం చేసిన నాయకుడు, మరోవైపు బ్రిటిష్‌లకు సమయం కొనిపెట్టిన నాయకుడు. శాస్త్రి - నిజమైన న్యాయపరుడు, స్వచ్ఛమైన నాయకుడు.ఆయన మరణం తర్వాత (1966, తాష్కెంట్ ఒప్పందం) కొన్ని రహస్యాలు, అనుమానాస్పద పరిస్థితులు వెలుగులోకి వచ్చాయి.కానీ జీవితకాలంలో, రాజకీయం, రైతు, సైనికుల కోసం చేసిన కృషి - చారిత్రకంగా ప్రశంసనీయం. **గాంధీ:** దేశానికి పాక్షిక న్యాయం - ప్రజలను ఐక్య పరచడం, స్వాతంత్ర్య ఉద్యమం.కొంతమేర అన్యాయం - విప్లవకారులను ఆపడం, బ్రిటిష్ పాలకులకు సమయాన్ని ఇవ్వడం, విభజనలో నియంత్రణ లేమి. **శాస్త్రి:** దేశానికి పూర్తి న్యాయం - రైతు, జవాన్, ప్రజల గౌరవం.జీవితం, మరణం - స్వచ్ఛమైన సేవ, వ్యక్తిగత లాభం లేదు.మరణం అనుమానాస్పదంగా ఉండినా, తన విధానాలు భారతదేశానికి బలాన్ని ఇచ్చాయి **చరిత్రకారుల సారాంశం:** గాంధీ - సాంకేతికంగా మహనీయుడు, కానీ కొన్ని నిర్ణయాలు కొంతవరకు అన్యాయం చేశాయి.శాస్త్రి - నిజమైన జాతీయ నాయకుడు, స్వచ్ఛమైన, ప్రజల సంక్షేమం కోసం పనిచేసినవాడు.నేటి భారతదేశం, గాంధీ చూపిన మార్గాన్ని స్మరించగా, శాస్త్రి కృషి, ఆలోచనలు, నాయకత్వం కాబట్టి భవిష్యత్తులో ఎటువంటి సంక్షోభం వచ్చినా దానిని అధిగమిస్తుంది.



వార్త రచయిత జనగాం ప్రసాద్ రావు
(పూసూరు)ఫోన్: 76720 82695

# తెలంగాణ ఉద్యోగుల బాంధవ్యుడు ఏలూరి శ్రీనివాసరావు

### ఘనంగా ఏలూరి పుట్టినరోజు వేడుక

### టిజిఓస్ కార్యాలయంలో ఏలూరుని

### ఘనంగా సన్మానించిన ఉద్యోగులు







**ఖమ్మం ప్రతినిధి, అక్టోబర్ 1 (పిసిడబ్ల్యూ న్యూస్) :** తెలంగాణ ఉద్యోగుల బాంధవ్యుడు ఏలూరి శ్రీనివాసరావు అని సకల ఉద్యోగ సంఘాల నాయకులు ముక్తకంఠముతో కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యోగుల సంక్షేమానికై అలుపెరగని పోరాడు యోధుడు, ఖమ్మం జిల్లా ముద్దుబిడ్డ, తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు, తెలంగాణ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు బుధవారం టీజీవో భవనం నందు టీజీవో జిల్లా కార్యదర్శి మోదుగు వేలాద్రి అధ్యక్షతన కార్యవర్గ సభ్యుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగాయి. మొదటగా ఏలూరి శ్రీనివాసరావును టిజీవో కార్యవర్గం ఖమ్మం జిల్లా జాయింట్ యాక్షన్ కమిటీ సంఘ నాయకులు, మహిళా ఉద్యోగులు పువ్వులతో పూల వర్షం కురిపించుకుంటూ స్వాగతం పలికారు. ఖమ్మం జిల్లా సకల ఉద్యోగుల సమక్షంలో కేక్ కటింగ్ చేసి స్వీట్లు పంచి పెట్టారు. ఈ సందర్భంగా టీజీవో రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. 31 జిల్లాల్లో 2006 సంఘాలతో టీజీజెఏసి ఏర్పాటు కావడం ఎంతో అభినందనీయమన్నారు. కేవలం టీచర్స్ లో 64 సంఘాలు నాలుగు జేఏసీలు ఉండేవని అన్నారు. ఏ సంఘానికి గుర్తింపు లేదన్నారు. జూన్ 2 2014లో తెలంగాణ ఏర్పడిన తర్వాత 2016లో ప్రభుత్వం జీవో ఇచ్చిందన్నారు. నేడు ఉద్యోగులందరూ ఏకతాటి పైకి రావడం సమస్యలు పరిష్కరించుకోవడానికి కారణమైందన్నారు. ఉద్యోగులకు 64 డిమాండ్లు ఉంటే నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం ద్వారా 28 డిమాండ్లను సాల్వ్ చేసుకోగలిగామన్నారు. ఉద్యోగుల సమస్యలు ఎప్పుడూ ఉంటాయి కానీ ప్రభుత్వంతో పోరాట పందాతోనే చర్చలు, పట్టువిడుపులతో సమస్యలు సాధించుకోవాలన్నారు.ఉద్యోగులకు ఏ సమస్య వచ్చినా... నేను తీసుకున్న పోరాట నిర్ణయాలకు, ఉద్యోగుల సంక్షేమానికై ఏ పిలుపు నిచ్చిన ఆ పిలుపు మేరకు ఉమ్మడి ఖమ్మం జిల్లా ఉద్యోగులు, పెన్షనర్స్, సకల ఉద్యోగులు ఐకమత్యంతో ముందుకు పోవడం జరిగిందన్నారు. నేను ఈ రోజున ఈ స్థాయిలో ఉన్నాను అంటే దానికి కారణం నా రాష్ట్ర సకల ఉద్యోగులు, పెన్షనర్స్ ఉమ్మడి ఖమ్మం జిల్లా ఉద్యోగిని, ఉద్యోగులు అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన సంవత్సరంనర కాలంలో మనము అనేక అడుగులు ముందుకు వేయడం జరిగిందన్నారు. అందులో భాగంగా అనేక డిపార్ట్మెంట్లలో ప్రమోషన్స్ ఇప్పించడం, 317 జీవో ద్వారా ఉద్యోగులు కొంత ఊరట కల్పించడం, అదేవిధంగా గత 12 సంవత్సరాలుగా నిర్జీవంలో ఉన్న జాయింట్ కౌన్సిల్ నీ ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత మనం సాధించుకోవడం జరిగిందన్నారు. అంతేకాదు పిఆర్సి, డిఏలు, ప్రమోషన్స్, సిపిఎస్ రద్దు, ఉద్యోగుల హెల్త్ కార్డ్స్ వాటన్నింటిపైన నిరంతరం సంబంధిత మంత్రులు, డిప్యూటీ సీఎం, ముఖ్యమంత్రివర్యులు నీ, అదేవిధంగా సంబంధిత హై లెవెల్ అధికారులను కలిసి వాటిని సాధించుకోవడంలో ముందుకు నడుస్తున్నామన్నారు. ఖమ్మంలో ఉద్యోగుల ఇండ్ల విషయంలో రాజీలేని పోరాటం చేయడం జరిగిందన్నారు. మనందర ఐక్యతతో రాజీవ్ స్వగృహ అపార్ట్మెంట్స్ సాధించుకోవడంతో ఉద్యోగులందరూ ఒకే కుటుంబంగా అన్ని సౌకర్యాలతో ఒకే దగ్గర ఉండే విధంగా సౌకర్యాన్ని కల్పించుకోవడం జరిగిందన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పనిచేస్తున్న సకల ఉద్యోగులు స్టేట్, సెంట్రల్ ఉద్యోగులకు, రిటైర్డ్ ఎంప్లాయిస్ కూడా అవకాశాన్ని కల్పించడం జరిగిందన్నారు. ఈ విషయంలో గౌరవ ఉమ్మడి ఖమ్మం జిల్లా మంత్రులు, డిప్యూటీ సీఎం, ముఖ్యమంత్రివర్యులకి మీ అందరి తరపున కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను.ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా టిజిఓ జిల్లా మాజీ అధ్యక్షులు కస్తాల సత్యనారాయణ, టిఎన్జీవో అధ్యక్షులు, ఐకాస చైర్మన్ గుంటుపల్లి శ్రీనివాసరావు, కార్యదర్శి కొణిదెన శ్రీనివాస్, టీజీవో జిల్లా ట్రెజరర్ కొండపల్లి శేష ప్రసాద్, హౌస్ బిల్డింగ్ సొసైటీ అధ్యక్షులు కట్టా కిషోర్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ పి. విజయ్ కుమార్, తెలంగాణ గెజిటెడ్ మహిళా విభాగం రాష్ట్ర కో-చైర్మన్ పి సుధారాణి, జి ఉషశ్రీ, జిల్లా కార్యవర్గ సభ్యులు మల్లెల రవీంద్ర ప్రసాద్, టీఎన్జీవో రాష్ట్ర కార్యదర్శి జడ్ఎస్ జయపాల్, బాలకృష్ణ, తాళ్లూరి శ్రీకాంత్, రాధాకృష్ణ, దుర్గాప్రసాద్, తెలంగాణ రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్ ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు సునీల్ రెడ్డి, కార్యదర్శి పుల్లయ్య, టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వారపల్లి నాగేశ్వరరావు, అధ్యక్షులు ఎస్కే రంజాన్, పిఆర్టియు జిల్లా అధ్యక్షులు కట్టా కిషోర్, మాజీ అధ్యక్షులు యలమద్ది వెంకటేశ్వర్లు, మధు, టిపిటిఎఫ్ రాష్ట్ర బాధ్యులు విజయ్, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంగళరావు, ఎస్టిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు దేవరకొండ సైదులు, జిల్లా అధ్యక్షులు యాదగిరి మన్సూర్, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు బిక్క నాయక్, కార్యదర్శి వెంకటరమణ, ప్రభుత్వ డైవర్ల సంఘం జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు, కార్యదర్శి వేణుగోపాల్, తెలంగాణ ప్రభుత్వ రిటైర్డ్ ఎంప్లాయిస్ జిల్లా అధ్యక్షులు కళ్యాణం కృష్ణయ్య, సుబ్బయ్య, ఆలిండియా పెన్షనర్స్ అధ్యక్షులు కళ్యాణం నాగేశ్వర రావు, తెలంగాణ స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పరిస పుల్లయ్య, ఖమ్మం జిల్లా సిపిఎస్ సంఘ నాయకులు చంద్రకంటి శశిధర్, తదితరులు పాల్గొన్నారు.

# పదిరోజుల వైభవం.. దసరా వైశిష్ట్యం !

హిందువులు జరుపుకునే పండగలలో దసరా పండగకు విశిష్ట స్థానం ఉంది. విజయదశమి రోజున చరిత్ర ప్రకారం రాముడు రావణుని పై గెలిచిన సందర్భమే కాక పాండవులు వనవాసం వెళ్తూ జమ్మి చెట్టుపై తమ ఆయుధాలను తిరిగి తీసిన రోజు. ఈ సందర్భమున రావణవధ, జమ్మి ఆకుల పూజా చేయటం ఆనవాయితీగా వస్తోంది. జగన్మాత అయిన దుర్గాదేవి, మహిషాసురుడనే రాక్షసునితో 9 రాత్రులు యుద్ధము చేసి అతనిని వధించి జయాన్ని పొందిన సందర్భమున 10వ రోజు ప్రజలంతా సంతోషంతో పండగ జరుపుకున్నారు. అదే విజయదశమి. అందుకే దసరా హిందువులకు ముఖ్యమైన పండుగ. ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి నుండి ఆశ్వయుజ శుద్ధ నవమి వరకు తొమ్మిది రోజులు దేవీ నవరాత్రులు పదవరోజు విజయదశమి కలసి దసరా అంటారు. ఇది ముఖ్యముగా శక్తి ఆరాధనకు ప్రాధాన్యత ఇచ్చే పండుగ. ఈ పండుగను నవరాత్రి, శరన్నవరాత్రి అని అంటారు. శరదృతువు ఆరంభంలో వచ్చే పండుగ కనుక ఈ పేరు వచ్చింది. కొందరు ఈ పండుగకు మొదటి మూడు రోజులు పార్వతిదేవికి, తరువాతి మూడు రోజుల లక్ష్మి దేవికి, తరువాత మూడురోజులు సరస్వతి దేవికి పూజలు నిర్వహిస్తారు. ముఖ్యముగా శాక్తేయులు దీనిని ఆచరిస్తారు. ఆశ్వయుజ మాసం శుక్లపక్షంలో మొదటి తొమ్మిది రోజులను దసరా నవరాత్రులు, దేవీ నవరాత్రులు లేక శరన్నవరాత్రులు అని అంటారు. ఈ దసరా ఉత్సవాన్ని నవరాత్రులుగా తొమ్మిది రోజులు పాటు జరుపు కుని.. 10వ రోజున దసరా లేదా విజయదశమిగా జరుపుకుంటారు. ఈ తొమ్మిది రోజులు శక్తిస్వరూపిణి అయిన దుర్గాదేవి అవతారాలను అంటే నవదుర్గలను అత్యంత భక్తీ శ్రద్దలతో పూజిస్తారు. ఈ దేవీ నవరాత్రులలో చివరి మూడు రోజులు, దుర్గాష్టమి, మహర్నవమి, విజయదశమిగా జరుపుకుంటూ విద్యార్థులు పుస్తకాలూ, పెన్నులను పూజిస్తే, శ్రామికులు తమ పనిముట్లను పూజిస్తారు. ఇక క్షత్రియులు ఆయుధ పూజ చేసి.. అమ్మవారి కృపకు




పాత్రులవుతారు. దుర్గాదేవి మహిషాసురమర్దనిగా అవతరించి రాక్షసుని మీదకు దండెత్తి విజయం సాధించింది. అంతేకాదు రాముడు రావణ సంహారం చేసింది దసరనే.. కనుక పూర్వం రాజులు తమ దండయాత్రకు దసరా పండగనే శుభ ముహూర్తంగా ఎంచుకునే వారని తెలుస్తోంది. దేవీ పూజ ప్రాధాన్యత ఈశాన్య భారతదేశం లో హెచ్చుగా ఉంటుంది. దైత్యవంశానికి ఆశాదీపంలా జన్మించిన 'మహిషాసురుడు' తన ఆంతరంగిక మిత్రులతో, సచివులతో సమాలోచన చేసి, మరణంలేని జీవనం కోసం మేరుపర్వతశిఖరం చేరి బ్రహ్మ దేవుని గూర్చి ఘోరతపస్సు ప్రారంభించాడు. కాలం కదలికలో అనేక వేల సంవత్సరాలు కదిలి వెళ్లి పోయాయి. మహిషాసురుని అచంచల తపస్సుకు సంతసించిన బ్రహ్మదేవుడు ప్రత్యక్షమై, మహిషాసురా ఇంక తపస్సు చాలించి ఏ వరం కావాలో కోరుకో' అన్నాడు.'పితామహా.,నేను అమరుణ్ణి కావాలి. నాకు మరణం లేని జీవితాన్ని ప్రసాదించు' అని కోరాడు మహిషాసురుడు. అప్పుడు బ్రహ్మదేవుడు 'మహిషాసురా.. పుట్టిన ప్రాణి గిట్టక తప్పదు.., గిట్టిన ప్రాణి మరల పుట్టక తప్పదు. జననమరణాలు సకలప్రాణికోటికి సహజ ధర్మాలు. మహాసముద్రాలకూ, మహాపర్వతాలకూ కూడా ఏదో ఒక సమయంలో వినాశం తప్పదు. ప్రకృతివిరుద్ధమైన నీ కోరిక తీర్చుట అసంభవం. కనుక,నీ మరణానికి మృత్యువుకు ఒక మార్గం విడిచిపెట్టి, మరే వరమైనా కోరుకో' అన్నాడు. అప్పుడు మహిషా సురుడు 'విధాతా..అల్పమైన కోరికలకు ఈ మహిషాసురుడు ఆశపడడు. సరే.. ఆడది నా దృష్టిలో అబల..ఆమెవల్ల నాకే ప్రమాదమూ రాదు. కనుక,పురుషుడి చేతిలో నాకు మరణం రాకుండా వరం అనుగ్రహించు' అని కోరాడు. బ్రహ్మదేవుడు ఆ వరాన్ని మహిషాసురునికి అనుగ్రహించి అంతర్ధాన మయ్యాడు. బ్రహ్మదేవుని వరాల వలన వరగర్వితు డైన మహిషాసురుడు దేవతలతో ఘోరమైన యుద్ధము చేసి వారిని ఓడించి ఇంద్రపదవి చేపట్టాడు. దేవేంద్రుడు త్రిమూర్తులతో మొర పెట్టుకొనగా మహిషునిపై వారిలో రగిలిన క్రోధాగ్ని ప్రకాశవంతమైన తేజముగా మారింది. త్రిమూర్తుల తేజము కేంద్రీకృతమై ఒక స్త్రీరూపమై జన్మించింది. శివుని తేజము ముఖముగా, విష్ణు తేజము బాహువులుగా, బ్రహ్మ తేజము పాదములుగా కలిగి మంగళమూర్తిగా అవతరించిన ఆమె 18 బాహువులను కలిగి ఉంది. ఆమెకు శివుడు శూలమును, విష్ణువు చక్రమును, ఇంద్రుడు వజ్రాయుధమును, వరుణ దేవుడు పాశము, బ్రహ్మదేవుడు అక్షమాల, కమండలము హిమవంతుడు సింహమును వాహనంగాను ఇచ్చారు. ఇలా సర్వదేవతల ఆయుధములు సమకూర్చుకొని మహిషాసురుని సైన్యంతో తలపడి భీకరమైన పోరు సల్పింది. మహిషా సురుని తరఫున పోరు సల్పుతున్న ఉదద్రుడు, మహాహనుడు, అసిలోముడు, బాష్కలుడు, బిడాలుడు మొదలైన వారిని సంహరించిన తరువాత మహిషాసురునితో అమ్మ తలపడినది. ఈ యుద్ధములో ఆదేవి వాహనమైన సింహమూ శత్రువులను చీల్చి చెండాడింది. దేవితో తలపడిన అసురుడు మహిషి రూపము, సింహరూపము, మానవరూపముతో భీకరముగా పోరి చివరకు తిరిగి మహిషిరూపములో దేవిచేతిలో హతుడైనాడు. ఈ విధంగా అప్పటి నుండి మహిషుని సంహరించిన దినము కాబట్టి మహిషాసుర మర్ధనిని కొలిచే దసరా పర్వదినంగా ప్రజలచే కొనియాడబడింది. ఉత్తర భారతంలో దసరాను రావణ దహనంగా నిర్వహిస్తారు. దక్షిణాన శరన్నవరాత్రి ఉత్సవాల ముగింపుగా నిర్వహిస్తారు. ఇలా ఒక్కోచోట ఒక్కో విధంగా అమ్మవారిని పూజించడం ఆనవాయితీగా వస్తోంది. ఎలా పూజించినా అమ్మవారితో పాటు, ప్రకృతిని ఆరాధించడం శరన్నవరాత్రులు, దసరా విష్టతగా చెప్పుకోవాలి.

# వైభవంగా బతుకమ్మ వేడుకల ముగింపు



## జిల్లాలో ఉత్సాహంగా సాగిన పూలపండగ

## ఆడిపాడిన ఆడపడచులు..యువత కేరింతలు

**హైదరాబాద్,అక్టోబర్1:** తొమ్మది రోజుల పాటు సందడి చేసిన బతుకమ్మ సంబరాలు ముగిసాయి. కొన్నిచోట్ల పదిరోజులు ఆడిపాడారు. హైదరాద్ ట్యాంక్‌బండ్‌పై పదిరోజుల నాడు సద్దుల బతుకమ్మ నిర్వహించారు. పెద్ద ఎత్తున నిర్వహించిన వేడుకల్లో మంత్రులు పొన్నం ప్రభాకర్, ఊపల్లి కృష్ణారావు, కొండాసురేఖ, పలువురు ప్రముఖ మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. సరూర్‌నగర్‌లో నిర్వహించిన బతుకమ్మ గిన్నీస్ బుక్‌లో చోటు సాధించింది. వచ్చే యేడాది మళ్లీ రావమ్మా అంటూ ఆడపడచులు బతుకమ్మకు వీడ్కోలు పలికారు. బుధవారం సద్దుల బతుకమ్మతో ఊరూవాడ సందడిగా కొనసాగింది. ఆడపడుచుల వీడ్కోలుతో బతుకమ్మ సాగిపోయింది. తెలంగాణలో ఆడబిడ్డలు తొమ్మిది రోజులపాటు పూల జాతరతో జరుపుకున్న బతుకమ్మ పండుగ సద్దుల బతుకమ్మతో ఘనంగా ముగిసింది. సద్దుల బతుకమ్మ సందర్భంగా పల్లె, పట్నం, ఊరూ, వాడా, తంగేడు, గునుగు పువ్వుల వనాలయ్యాయి. హైదరాబాద్‌లోని ట్యాంక్ బండ్ విద్యుత్ దీపకాంతుల్లో వెలిగిపోయింది. మొత్తంగా సద్దుల బతుకమ్మ పండుగ సంబురంగా ముగిసింది. తెలంగాణ ఇంట ఆడబిడ్డలు తొమ్మిది రోజులపాటు రకరకాలపూలతో ఆనందంగా జరుపుకొన్నారు. చిన్నా, పెద్దా తేడాలేకుండా ఆడబిడ్డలు రామ రామ రామ ఉయ్యాలో.. తొమ్మిది రోజులు ఉయ్యాలో.. అంటూ ఆడిపాడారు. తెలంగాణ బిడ్డలకు దీవెనలు ఇస్తూ బతుకమ్మ.. గంగమ్మ ఒడికి చేరింది. వర్షాలతో చెరువులు, కుంటలు కళకళలాడడంతో బతుకమ్మలకు కలసివచ్చింది. పూల సింగిడి సందడి చేసింది.. సద్దుల సంబురం కనులవిందు చేసింది.. ఆడపడుచుల ఆనందం ఆకాశాన్నంటింది.. తొమ్మిదిరోజుల పాటు సంబురంగా జరుపుకున్న బతుకమ్మ వేడుకలను ఆడపడుచులు సంబురంగా జరుపుకున్నారు. ఎంగిలి పూల బతుకమ్మతో మొదలైన బతుకమ్మ సంబురాలు తొమ్మిది రోజుల పాటు అంగరంగవైభవంగా జరిగాయి. ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో మహిళా ఉద్యోగులు పెద్ద ఎత్తున బతుకమ్మ వేడుకల్లో పాల్గొని చివరిరోజు ట్యాంక్‌బండ్‌తో సహా, జిల్లాల్లో భారీ బతుకమ్మతో వేడుకలు నిర్వహించుకోగా సద్దుల బతుకమ్మను జిల్లా మహిళా మణులు భారీ బతుకమ్మలతో ఆడిపాడారు. అన్ని గ్రామాల్లో పూలపండగతో మహిళలు సందడి చేశారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, ఆడపడుచులు పెద్ద ఎత్తున బతుకమ్మ కార్యక్రమాల్లో పాల్గొని ఉత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. చివరి రోజు ప్రతీ ఇంటా బతుకమ్మను పేర్చి ఇళ్లవాకిళ్ల ఎదుట బతుకమ్మ పాటలతో ఆడిపాడి చివరికి బతుకమ్మ ఘాట్‌ల వద్ద కూడా చిందేశారు. బతుకమ్మ ఉత్సవంలో చివరిరోజు జిల్లా వ్యాప్తంగా ప్రజాప్రతినిధులు పాల్గొని సందడి చేశారు. ఆడపడుచులతో ఆడిపాడి సంబురంలో పాల్గొన్నారు. గల్లీల నుంచి పట్నం వరకు చిన్నారుల నుంచి పెద్దల వరకు బతుకమ్మ ఉత్సవాలను కనుల పండువగా జరుపుకున్నారు. రోజుకొక శాఖ ఉద్యోగులు కార్యాలయాల్లో బతుకమ్మలు పేర్చి డీజే పాటలతో సందడి చేశారు. సద్దుల బతుకమ్మ సందర్భంగా హైదరాబాద్‌లోని ట్యాంక్ బండ్ విద్యుత్ దీపకాంతుల్లో వెలిగిపోయింది. ప్రభుత్వం ఏర్పాటు చేసిన బతుకమ్మ ఉత్సవాలు ట్యాంక్‌బండ్ వద్ద సంబరంగా సాగాయి. సాంస్కృతిక కళారూపాలతో, పెద్దఎత్తున డప్పు చప్పుళ్లు, కళాకారుల నృత్యాలతో ట్యాంక్‌బండ్‌వరకు ఊరేగింపు కళాత్మకంగా సాగింది. రాత్రి పొద్దుపోయేవరకు ట్యాంక్‌బండ్‌పై ఆడబిడ్డలు బతుకమ్మ ఆడారు. వరంగల్ నగరంలో సద్దుల బతుకమ్మ సంబురాలు అంబరాన్నంటాయి. వేల మంది మహిళలు హన్మకొండలోని పద్మాక్షి గుండం, వరంగల్‌లోని రంగసముద్రం వంటి ప్రాంతాల్లో ఆడిపాడారు. కరీంనగర్, సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి, మెదక్, సిద్దిపేట, సంగారెడ్డి, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, మహబూబ్‌నగర్, నిజామాబాద్, కామారెడ్డి, యాదాద్రి భువనగిరి, ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల, కుమ్రంభీం ఆసిఫాబాద్, నల్లగొండ, ఖమ్మం, సూర్యాపేట, భద్రాద్రి కొత్తగూడెం, జనగామ, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో సద్దుల పండుగ ఉత్సాహంగా సాగింది. పలు ప్రాంతాల్లో ఉత్తమ పాట, ఆటలకు బహుమతులు ప్రకటించడంతో ఆడిపాడేందుకు యువతులు పోటీపడ్డారు. సిద్దిపేటలో పెద్ద ఎత్తున కోమటి చెరువు వద్ద ఆడిపాడారు. ప్రభుత్వం బతుకమ్మ ఉత్సవాన్ని అధికారికంగా నిర్వహించడంతో ప్రభుత్వ శాఖల అధికారులు అన్ని కార్యాలయాల్లో బతుకమ్మ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.



# ఆదిపరాశక్తి రూపమే అమ్మవారు

## నేటితో ముగియనున్న శరన్నవరాత్రులు

**విజయవాడ,అక్టోబర్1:** అణువుల నుంచి బ్రహ్మాండాల వరకూ వ్యాపించిన విశ్వరూపిణి, విజయ వినోదిని ఆదిపరాశక్తి. ఒకరు కాదు, ఇద్దరు కాదు.. అమ్మల రూపంలో సమస్త మానవాళిని పులకింప జేయడానికి ఆ జగజ్జననియే తరలి వస్తున్న శుభవేళయే దసరా శరన్నవరాత్రులు. సృష్టి ఆరంభంలో ఒక్క దేవి మాత్రమే ఉందని, ఆమెయే ఈ బ్రహ్మాండాలన్నింటినీ సృష్టించిందని బహ్వృచోపనిషత్‌లోనూ కనిపిస్తుంది. ఆమె నుండే త్రిమూర్తులు, సర్వమూ ఉద్భవించినట్టు కూడా అందులో ఉంది. ఎప్పుడైతే భూమిమీద దానవత్వం పెరుగుతుందో అప్పుడు తాను అవతరించి దుష్టశిక్షణ జరుపుతానని జగజ్జనని అన్నట్టు దేవీసప్తశక్తి పేర్కొంటున్నది. జగత్తులన్నింటికీ మూలమైన భగవంతుణ్ని సైతం సృష్టించింది భగవతి అయిన ఈ పరాశక్తియే. ఆశ్వీయుజ మాసం తొలి రోజుల్లో జరిగే ఈ రెండు వేడుకల్లోనూ



కోట్లాది మందితో ఆరాధనలు అందుకొనే దైవం ఒక స్త్రీమూర్తి కావడం విశేషం. ఆమెనే సకల జగముల నేలే జగదాంబ. ప్రతీ ఒక్క మానవ మాత్రునికీ అత్యంత విశిష్ఠమని చెప్పాలి. అమ్మవారిని రోజూ నిష్టగా పలు రూపాల్లో పూజించడంతో పాటు నైవేద్యాలు సమర్పించి ఆరాధించడం ఈ పండగ ప్రత్యేకత. వర్షఋతువు తర్వాత వచ్చే శరదృతువు అంటేనే వెన్నెల కాచే చల్లని సమయం. దేవీ నవరాత్రులను కూడా ప్రతీ హైందవ సమాజమూ అత్యంత భక్తి ప్రపత్తులతో జరుపుకుంటుంది. ఎందుకంటే, దుర్గాదేవి , అమ్మల గన్న యమ్మ ముగ్గురమ్మల మూలపుటమ్మ అన్నా.. ఎవరో కాదు, ఆ ఆదిపరాశక్తే. నమ్మిన వారికి, దైవిక సిద్ధాంతాన్ని ఆచరించే వారికి ఆమె అనేక రూపాలలో దర్శనమిస్తుంది. ఈ శక్తి కూడా అనేక రూపాలలో కనిపిస్తున్నది. అనంత విశ్వం మహాశక్తిపైనే ఆధారపడి ఉంది. భారతీయ ధర్మశాస్త్రాలు ప్రతీ స్త్రీమూర్తినీ శక్తికి ప్రతీకగా అభివర్ణించాయి. ఆ మాటకొస్తే అవి నారీమణులను పూజ్యనీయుల జాబితాలోకే చేర్చాయి. త్రిమూర్తులను, త్రిమాతలను, ఇంకా మొత్తంగా దేవతల గణాన్నందరినీ సృష్టించింది ఆదిపరాశక్తియే. ఒక్కమాటలో చెప్పాలంటే, ఆమెనే యావత్ సృష్టికి కర్త కర్మ క్రియ. కాబట్టి, సర్వశక్తులకూ కేంద్రస్థానం ఈ మహాశక్తి. సృష్టికర్త, సంరక్షకురాలు, దుష్ట వినాశనకారి సర్వం ఆమెనే అని దేవీ భాగవత పురాణం పేర్కొన్నది. ఏడు సింహాలతో కూడిన రత్నాల సింహాసనంపైన ఆదిశక్తి కూర్చుని ఉండడాన్ని త్రిమూర్తులు చూసినట్లు అందులో ఉందని వేదపండితులు చెప్తారు. ఆదిబీజమే (ఆదిపరాశక్తి) తనంతట తాను పురుషుడుగా, ప్రకృతి (స్త్రీ)గా విభజితమైనట్లు అష్టాదశ పురాణాలలో ప్రధానమైన బ్రహ్మ పురాణం తెలిపింది. దేవీ భాగవతం ప్రకారం శక్తిలోని శకు ఐశ్వర్యమని, శక్తికి పరాక్రమమని అర్థం చెప్పారు. ఇంతేకాదు, ప్రతీ అణువణువులోని ప్రాణశక్తికి, ఆత్మయిక జీవుల్లో నిగూఢంగా ఉండే కుండలినీ శక్తులకూ, పరమాత్మలోని యోగ-మహామాయలకు.. అన్నింటికీ ఆదిమూలమూ ఆమెనే అని ఆధ్యాత్మిక వేత్తలు అంటారు. ఆ మహాశక్తి విశ్వరూపంలో మన దర్శనానికి అందింది అత్యల్పం. కాబట్టి, ప్రతి ఒక్కరూ అహాన్ని పక్కన పెట్టి శక్తి ఆరాధనకు సంసిద్ధులు కావాలి. శక్తి ఆరాధనను ఏదో ఒక మతానికో, వర్గానికో పరిమితం చేయనవసరం లేదు. విశ్వంలో కనిపించని శక్తులూ ఇంకా శాస్త్రవేత్తల మేధకు, విజ్ఞాన శాస్త్రాలకు అందకుండానూ ఉన్నాయి. అవన్నీ మహావిశ్వంలో భాగమే అయినప్పుడు, మానవాళికి సర్వతోముఖాభివృద్ధికి అవన్నీ ఉపయోగపడుతున్నప్పుడు వాటిని శక్తి రూపంలో ఆరాధించడంలో తప్పులేదు.

# పోలీసులకు 'ఐబొమ్మ' వార్నింగ్

## మీరు మాపై ఫోకస్ చేస్తే.. మేము మీపై ఫోకస్ చేయాల్సి ఉంటుంది






తెలుగు సినీ పరిశ్రమకు వేల కోట్ల నష్టాన్ని కలిగిస్తున్న పైరసీ వెబ్‌సైట్ 'ఐబొమ్మ' వ్యవహారం కొత్త మలుపు తీసుకుంది. ఇప్పటివరకు సినీ నిర్మాతలను, హీరోలను బెదిరిస్తూ వచ్చిన ఈ సైట్ నిర్వాహకులు, ఇప్పుడు ఏకంగా హైదరాబాద్ పోలీసులకే సవాల్ విసిరారు. తమపై దృష్టి సారిస్తే తాము కూడా పోలీసులపై దృష్టి పెట్టాల్సి వస్తుందంటూ బహిరంగంగా హెచ్చరించడం సంచలనం సృష్టిస్తోంది.

ఇటీవల తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ (%ఖీజజ%), ఐబొమ్మ సహా 65 పైరసీ వెబ్‌సైట్లపై హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ ఫిర్యాదును తీవ్రంగా పరిగణించిన పోలీసులు, దర్యాప్తు చేపట్టి ఒక పైరసీ ముఠాను ఛేదించి ఐదుగురిని అరెస్టు చేశారు. ఈ సందర్భంగా సీపీ సీవీ ఆనంద్ మాట్లాడుతూ, ఐబొమ్మ వంటి సైట్లను ఎంతటి సాంకేతికత వాడినా వదిలిపెట్టేది లేదని, అంతర్జాతీయ సంస్థల సహకారంతో వారిని పట్టుకుంటామని గట్టి హెచ్చరికలు జారీ చేశారు.

సీపీ చేసిన ఈ హెచ్చరికలపై ఐబొమ్మ నిర్వాహకులు స్పందిస్తూ ఒక లేఖ విడుదల చేశారు. "మీరు మాపై ఫోకస్ చేస్తే.. మేము మీపై ఫోకస్ చేయాల్సి ఉంటుంది" అంటూ పోలీసులకే ఎదురు వార్నింగ్ ఇచ్చారు. పైరసీ కారణంగా కేవలం 2024లోనే తెలుగు చిత్ర పరిశ్రమకు సుమారు ?3,700 కోట్ల భారీ నష్టం వాటిల్లిందని సీపీ సీవీ ఆనంద్ తెలిపారు. థియేటర్లలో రహస్యంగా చిత్రీకరించడం, డిజిటల్ సర్వర్లను హ్యాక్ చేసి హెచ్‌డీ ప్రింట్లను దొంగిలించడం వంటి పద్ధతుల్లో ఈ ముఠాలు పనిచేస్తున్నాయని వివరించారు. ఆన్‌లైన్ గేమింగ్, బెట్టింగ్ యాప్‌ల ప్రకటనల ద్వారా వీరికి కోట్ల రూపాయల ఆదాయం వస్తోందని, ఈ లావాదేవీలన్నీ క్రిప్టోకరెన్సీ రూపంలో జరుగుతున్నాయని పోలీసులు గుర్తించారు.

నిర్మాతలను బెదిరించిన పైరసీ సైట్లు ఇప్పుడు ఏకంగా పోలీసులకే సవాల్ విసురుతున్న నేపథ్యంలో, ఈ వ్యవహారాన్ని హైదరాబాద్ పోలీసులు ఎంత సీరియస్‌గా తీసుకుని ముందుకు వెళ్తారో వేచి చూడాలి.

# అల్లు అర్జున్ సినిమాలో సమంత?



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, ప్రముఖ దర్శకుడు అట్లీ కాంబినేషన్‌లో రాబోతున్న భారీ ప్రాజెక్ట్‌పై సినీ వర్గాల్లో రోజుకో ఆసక్తికర వార్త ప్రచారంలోకి వస్తోంది. తాజాగా ఈ సినిమాకు సంబంధించి మరో హాట్ టాపిక్ ఫిల్మ్ సర్కిల్స్‌లో చక్కర్లు కొడుతోంది. ఈ చిత్రంలో ఓ కీలకమైన ప్రత్యేక పాత్ర కోసం స్టార్ హీరోయిన్ సమంతను తీసుకునే ఆలోచనలో చిత్ర బృందం ఉన్నట్లు తెలుస్తోంది.

విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం, ఈ సినిమాలో కథను మలుపు తిప్పే ఒక స్పెషల్ రోల్ ఉందట. ఆ పాత్రకు సమంత అయితే సరిగ్గా సరిపోతుందని భావించిన మేకర్స్, ఇప్పటికే ఆమెను సంప్రదించి చర్చలు జరిపినట్లు చెబుతున్నారు. ఈ ప్రత్యేక పాత్ర కోసం సమంతకు దాదాపు రూ. 3 కోట్ల వరకు పారితోషికం ఆఫర్ చేసినట్లు కూడా గట్టిగా ప్రచారం జరుగుతోంది. ఈ ఆఫర్‌కు సమంత కూడా సుముఖంగా ఉన్నారని, దాదాపుగా అంగీకరించినట్లేనని ఇండస్ట్రీలో టాక్ నడుస్తోంది. 'పుష్ప' సినిమాలో ఐటమ్ సాంగ్‌తో దేశవ్యాప్తంగా ప్రేక్షకులను ఉర్రూతలూగించిన సమంత, ఆ తర్వాత నటిగా, నిర్మాతగా తన కెరీర్‌లో ముందుకు సాగుతున్నారు. ఆమెకున్న పాన్-ఇండియా క్రేజ్ దృష్ట్యా, అల్లు అర్జున్-అట్లీ సినిమాలో ఆమె ఉనికి ప్రాజెక్ట్‌కు మరింత బలాన్ని చేకూరుస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు. అయితే, ఈ వార్తలపై ఇప్పటివరకు చిత్ర బృందం నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. ఒకవేళ ఈ ప్రచారమే నిజమైతే, ఈ క్రేజీ కాంబినేషన్‌పై అంచనాలు ఆకాశాన్ని తాకడం ఖాయం.



## మెగాస్టార్ సరసన 'శశిరేఖ'.. ఆకట్టుకుంటున్న నయనతార లుక్

మెగాస్టార్ చిరంజీవి కథానాయకుడిగా, ప్రముఖ దర్శకుడు అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'మన శంకరవరప్రసాద్ గారు' చిత్రం నుంచి ఓ ఆసక్తికరమైన అప్‌డేట్‌ను చిత్ర బృందం విడుదల చేసింది. ఈ సినిమాలో కథానాయికగా నటిస్తున్న నయనతార పాత్ర పేరుతో పాటు ఆమె ఫస్ట్ లుక్‌ను అభిమానులతో పంచుకున్నారు.

ఈ చిత్రంలో నయనతార 'శశిరేఖ' అనే పాత్రలో కనిపించనున్నట్లు దర్శకుడు అనిల్ రావిపూడి సోషల్ మీడియా వేదిక 'ఎక్స్' ద్వారా అధికారికంగా ప్రకటించారు. పాత్రకు సంబంధించిన లుక్‌ను కూడా విడుదల చేయగా, అది ఆకట్టుకుంటోంది. ఇదిలా ఉండగా, దసరా పండగ సందర్భంగా రేపు మరో సర్‌ప్రైజ్ కూడా రాబోతోందని అనిల్ రావిపూడి తన పోస్టులో పేర్కొన్నారు. దీంతో అభిమానుల్లో ఉత్కంఠ మరింత పెరిగింది. పండగ రోజు రాబోయే ఆ కొత్త కబురు ఏమై ఉంటుందా? అని అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.


ఈ సినిమాలో విక్టరీ వెంకటేశ్ కూడా ఓ ముఖ్యమైన పాత్రలో నటిస్తుండటం విశేషం. చిరంజీవి, వెంకటేశ్ వంటి అగ్ర తారలు కలిసి నటిస్తుండటంతో సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి. అన్ని కార్యక్రమాలను పూర్తి చేసి, ఈ చిత్రాన్ని వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా విడుదల చేస్తామని గతంలోనే మేకర్స్ ప్రకటించిన విషయం తెలిసిందే.



# నాగార్జున పిటిషన్‌పై ఢిల్లీ హైకోర్టు కీలక ఆదేశాలు


**అనుమతి లేకుండా పేరు, వాయిస్ వాడొద్దని హైకోర్టు కఠిన ఆదేశాలు**

**ఏఐ, డీప్‌ఫేక్‌లతో దుర్వినియోగానికి పాల్పడితే చర్యలని హెచ్చరిక**



ప్రముఖ సినీ నటుడు అక్కినేని నాగార్జునకు ఢిల్లీ హైకోర్టులో భారీ ఊరట లభించింది. ఆయన వ్యక్తిగత హక్కులకు (పర్సనాలిటీ రైట్స్) రక్షణ కల్పిస్తూ న్యాయస్థానం కీలక మధ్యంతర ఉత్తర్వులను జారీ చేసింది. కృత్రిమ మేధ (ఏఐ), డీప్‌ఫేక్ టెక్నాలజీలను ఉపయోగించి తన పేరు, స్వరం, ఫొటోలను అనుమతి లేకుండా వాణిజ్య ప్రయోజనాలకు వాడుకోవడాన్ని సవాల్ చేస్తూ నాగార్జున ఈ పిటిషన్ దాఖలు చేశారు. జస్టిస్ తేజస్ కారియా నేతృత్వంలోని ధర్మాసనం ఈరోజు ఈ మేరకు ఆదేశాలు ఇచ్చింది. నాగార్జున నుంచి ముందస్తు అనుమతి పొందకుండా ఆయన పేరును గానీ, స్వరాన్ని గానీ ఎలాంటి వాణిజ్య ప్రకటనల కోసం ఉపయోగించరాదని కోర్టు స్పష్టం చేసింది. ఏఐ, మెషిన్ లెర్నింగ్, డీప్‌ఫేక్స్ వంటి టెక్నాలజీల ద్వారా నాగార్జున గుర్తింపును దుర్వినియోగం చేస్తే కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించింది. ప్రస్తుత డిజిటల్ యుగంలో సెలబ్రిటీల హక్కుల పరిరక్షణకు సంబంధించి ఈ తీర్పు ఒక మైలురాయిగా నిలుస్తుందని న్యాయ నిపుణులు భావిస్తున్నారు.

# ఆకట్టుకుంటున్న ధనుశ్ 'తేరే ఇష్క్ మే' టీజర్



ప్రముఖ నటుడు ధనుశ్, దర్శకుడు ఆనంద్ ఎల్ రాయ్ కలయికలో వచ్చిన 'రాంఝానా' చిత్రం ఎంతటి ఘన విజయం సాధించిందో తెలిసిందే. ఇప్పుడు ఈ విజయవంతమైన కాంబినేషన్‌లో 'తేరే ఇష్క్ మే' అనే మరో ఆసక్తికర చిత్రం రాబోతోంది. ఈ సినిమాకు సంబంధించిన టీజర్‌ను చిత్రబృందం తాజాగా విడుదల చేసింది. ఈ టీజర్ సినిమాపై అంచనాలను ఒక్కసారిగా పెంచేసింది. టీజర్‌ను బట్టి చూస్తే, ఇది ఒక తీవ్రమైన, భావోద్వేగభరితమైన ప్రేమకథ అని స్పష్టమవుతోంది. ముఖ్యంగా టీజర్‌లో ధనుశ్ చెప్పిన ఓ డైలాగ్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. "నా తండ్రి దహన సంస్కారాల కోసం బనారస్ వెళ్లాను. అప్పుడే నీకోసం కాస్త గంగాజలం తీసుకురావాలనిపించింది. నువ్వు కొత్త జీవితం మొదలుపెడుతున్నావు కదా, కనీసం నీ పాత పాపాలను అయినా కడుక్కో" అంటూ కథానాయిక కృతి సనన్‌ను ఉద్దేశించి ధనుశ్ చెప్పే డైలాగ్ బాగుంది. ప్రేమలో మోసపోయిన ఓ యువకుడి ఆవేదన ఆయన పాత్రలో కనిపిస్తోంది. ఈ చిత్రంలో ధనుశ్ ఒక ఎయిర్‌ఫోర్స్ అధికారిగా నటించనున్నారు. ఆయన సరసన కృతి సనన్ కథానాయికగా నటిస్తుండగా, ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నారు. హిందీ, తమిళ భాషల్లో ఏకకాలంలో తెరకెక్కుతున్న ఈ చిత్రం నవంబర్ 28న ప్రేక్షకుల ముందుకు రానుంది.

# హీరోయిన్ డింపుల్ హయతిపై కేసు నమోదు



వివాదాలతో తరచూ వార్తల్లో నిలిచే సినీ నటి డింపుల్ హయతి, తాజాగా మరో తీవ్రమైన ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. తన ఇంట్లో పనిచేస్తున్న సహాయకురాలికి జీతం ఇవ్వకుండా చిత్రహింసలకు గురిచేశారన్న ఫిర్యాదుపై ఆమె, ఆమె భర్తపై హైదరాబాద్‌లోని ఫిలింనగర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. ఈ ఘటనతో ఆమె మరోసారి చర్చనీయాంశంగా మారారు.

వివరాల్లోకి వెళితే, డింపుల్ హయతి ఇంట్లో ఒడిస్సాకు చెందిన ఇద్దరు యువతులు కొంతకాలంగా పనిచేస్తున్నారు. అయితే, వారికి సరైన జీతం ఇవ్వకుండా వెట్టిచాకిరీ చేయించుకుంటున్నారని ఆరోపణలు వెల్లువెత్తాయి. జీతం అడిగినందుకు తమను చిత్రహింసలు పెట్టడమే కాకుండా, ఉన్నపళంగా ఇంట్లోంచి బయటకు గెంటేశారని ఆరోపిస్తూ బాధితులు ఆమె నివాసం ఉంటున్న అపార్ట్‌మెంట్ వద్ద ఆందోళనకు దిగారు. విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకున్నారు. బాధితులలో ఒకరైన పనిమనిషి ఫిలింనగర్ పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. జీతం ఇవ్వకపోగా, కుక్క అరిచిందన్న చిన్న కారణంతో తనపై దాడి చేయబోయారని, నగ్నంగా చేసి ఆ దృశ్యాలను వీడియో తీసేందుకు ప్రయత్నించారని ఆమె తన ఫిర్యాదులో తీవ్ర ఆరోపణలు చేశారు. తన భర్త లాయర్ అంటూ డింపుల్ తమను బెదిరించినట్లు కూడా బాధితురాలు పేర్కొన్నారు.